

# ఆక్వా రైతులు తరపున సీఎం జగన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు

## లంకవానిపాలెం సర్పంచ్ వేచలపు దొరబాబు

కె కోటపాడు, అక్టోబర్ 9, ప్రభాతవార్త

ఆక్వా ఫీడ్ పెంపుపై సీఎంకు రైతులు, రైతు సంఘాల నేతల ఫిర్యాదులపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వెంటనే స్పం దించడం చాలా సంతోషంగా వుందని అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన స్దానిక విలేకరులకు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. వ్యాపారులు సిండికేట్‌గా మారి ధరలు తగ్గించే స్తున్నారని. ఆక్వా ధరల పతనం ఆక్వాఫీడ్ పెంపుపై సీఎంకు రైతులు, రైతు సంఘాల నేతల ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించడం చాలా సంతోషంగా ఉందని లంకవానిపాలెం సర్పంచ్ వేచలపు దొరబాబు అన్నారు.

వ్యాపారులు సిం డికేట్‌గా మారి ధరలు తగ్గించేస్తున్నారని, ధరలు పతనమై నష్టపో తున్నామని రైతులు పేర్కొన్నారు. అలాగే ఆక్వాఫీడ్ విషయంలోనూ వ్యాపారుల సిండికేట్‌గా మారి ధరలు పెంచారని ఫిర్యాదు చేశారు. తన దృష్టికి వచ్చిన అంశాలను తీవ్రంగా పరిగణించిన సీఎం రైతులకు నష్టం కలిగిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు.

రైతులకు అండగా నిలిచేందుకు ప్రత్యేక చట్టాలు తీసుకొచ్చినా సిండికేట్‌గా మారి రైతులను నష్టపర చడంపై సీఎం అగ్రహం వ్యక్తం చేశారు. ముగ్గురు మంత్రులు, సీనియర్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసిన సీఎం వారం రోజుల్లో నివేదిక అందించాలన్నారు. నివేదిక ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంత్రులు పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డి, బొత్స సత్యనారాయణ, సీదిరి అప్పల రాజు, సీనియర్ అధికారులు విజయా నంద్ పూనం మాలకొండయ్య కన్న బాబులతో ప్రభుత్వం కమిటీని నియమించిందన్నారు. అడిగిన వెంటనే స్పం దించడం చాలా సంతోషంగా ఉందని ఆక్వా రైతు, దొరబాబు ఆనందం వ్యక్తం చేశారు.

# రైతు భరోసా కేంద్రాలపై ఆసక్తి చూపుతున్న ఆసియా దేశాలు

## బ్యాంకాక్ సదస్సులో ఆర్బీకేలపై ప్రశంసల జల్లు

## వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గ నైజేషన్ ఆధ్వర్యంలో బ్యాం కాక్‌లో నిర్వహించిన సందస్సులో రైతు భరోసా కేంద్రాలు ప్రత్యేక ఆకర్ష ణం గా నిలిచాయని వైఎస్సార్‌సీపీ జాతీ య ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ స భ్యులు వి.విజయ సాయిరెడ్డి వివరిం చారు. ఈ మేరకు ట్వీట్టర్ వేదికగా ఆదివారం పలు అంశాలు వెల్లడిం చారు. రైతు భరోసా కేంద్రాల ఏర్పా టు ఆలోచన వినూత్నం.. ల్యాబ్ టు ల్యాండ్ సాంకేతికత అద్భుతం అంటూ సదస్సులో ఆసియా దేశాల ప్రతినిధులు కొనియాడారని పేర్కొ న్నారని వివరించారు. ప్రతి వ్యవ సాయం దేశం ఆర్బీకే వ్యవస్థను ఏ ర్పాటు చేసుకోవడం ద్వారా వ్యవ సాయ రంగంలో మరింత అభివృద్ధి సాధించవచ్చని సభలో మాట్లాడిన వక్తలు అభిప్రాయం వ్యక్తంచేశారని అన్నారు.

### వయోధికుల బాగోగుల చూసుకోవడం ప్రభుత్వం బాధ్యత

వయోధికుల బాగోగుల చూసుకోవడం కుటుంబం, సమాజంలో పాటు ప్రభుత్వం బాధ్యత కూడా, మనదేశంలో వయోధికులను బాధ్యతగా చూసుకునే పరిస్థితులు పట్టణ ప్రాంతాల కన్నా గ్రామీణ ప్రాంతాల్లో మెరుగ్గా ఉంటాయని విజయసాయిరెడ్డి వివరించారు. పట్టణ ప్రాంతాల్లో ఈ పరిస్థితిని మెరుగుపరచాల్సిన ఆవశ్యకత వుందన్నారు. కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని దేశంలో ప్రతి జిల్లాలో వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేయడం, బ్యాంకుల్లో వారి పొదుపు ఖాతాలకు అధిక వడ్డీ చెల్లించడం, రైలు ప్రయాణాల్లో పెద్ద మొత్తంలో డిస్కౌంట్లు ఇవ్వడం తదితర మిగతా10లో



# విశాఖ గర్జనను విజయవంతం చేయాలి

## -పెయిడ్ ఆర్టిస్టులు పాదయాత్ర విరమించాలి - విశాఖ రాజధానికి మద్దతు తెలిపిన రైతులు : రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్

అల్లిపురం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

వికేంద్రకరణకు మద్దతుగా ఈనెల 15వ తేదీన నిర్వహిస్తున్న విశాఖ గర్జనను విజయవంతం చేయాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. మద్దిలపాలెం వైఎస్ఆర్‌సీపీ కార్యాల యంలో మంత్రి అమర్నాథ్‌తో పాటు పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివా సరావు ఎమ్మె ల్యేలు, ముఖ్యనేతలు, ఆదివారం సమావేశమై గర్జన ఏర్పాట్లపై చర్చించారు. అనంతరం అమ ర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ గర్జనకు రైతుల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభించిందని సోమవారం రైతులు విశాఖకు వచ్చి వారి మద్దతు తెలియ జేస్తారని ఆయన చెప్పారు. అలాగే బార్ అసోసియేషన్ ట్రేడ్ యూనియన్స్ నర్సింగ్ స్టాఫ్, డాక్టర్లు ప్రభుత్వ ఉద్యోగులు విశాఖ గర్జనకు మద్దతు తెలియ జేశారని అమర్నాథ్ వివరించారు. మూడు రాజధానులతో మూడు ప్రాంతాలనూ అభివృద్ధి చేయాలన్నదే ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని అమర్నాథ్ పునరుద్ఘాటించారు. విశాఖ గర్జనను విజయవంతం మిగతా10లో





# నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్‌ను పరామర్శించిన డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

అల్లిపురం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం శాసనసభ్యులు పెట్ల ఉమాశంకర్‌గణేష్‌కు కాలికి గాయం కావ దంతో విశాఖపట్నంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఆదివారం సాయంత్రం ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పరామర్శించారు. జరిగిన సంఘటనపై ఆరా తీశారు. ఉమాశంకర్‌గణేష్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి చికిత్స వివ రాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. శాసనసభ్యులు ఉమా శంకర్ గణేష్‌కు ఇంకా మెరుగైన వైద్యం అందించాలని ఆయన డాక్టర్లను ఆదేశించారు.

# గడప గడపకూ.. ఈర్లె అనురాధ

## ఎటువంటి కష్టమొచ్చినా.. తానున్నానంటూ అభయం



విశాఖపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా, వి.మాడుగుల నియోజకవర్గంలో చేపట్టిన 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమానికి విశేష స్పందన వస్తోంది. నియోజకవర్గం పరిధిలోని దేవరాపల్లితో పాటు కె.కోటపాడు మండలంలో స్థానిక ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. కె.కోటపాడు మండలంలోని గొండుపాలెంలో జరిగిన 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు తనయ, స్థా నిక జడ్పీటీసీ ఈర్లె అనురాధ పాల్గొని, గ్రామ గ్రామాన్ని చుట్టు ముట్టారు. స్థా నిక గ్రామస్థులతో మమేకమయ్యారు. జగనన్న ప్రవేశ పెట్టిన సంక్షేమ మిగతా10లో



# ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

ప్రభాతవార్త, విశాఖపట్నం

జగత్ ప్రవక్త ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి జయంతి వేడుకైన ఈద్ ఏ మిలాద్-ఉన్-నబిని ముస్లిం సోదరులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. సీరత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో వివిధ మసీదులకు చెందిన ముస్లింలు నగరంలో భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. స్ప్రింగ్ రోడ్‌లోని రిజ్వులైన్ మసీదు వద్ద ప్రారంభమైన శాంతి ర్యాలీ డాల్ఫిన్ జంక్షన్, మహిళా కళాశాల జంక్షన్ సెవెన్ హిల్స్ జంక్షన్, జగదాంబ జంక్షన్ మీదుగా వన్ టౌన్‌లోని హజ్రత్ ఇషాక్ మదిని ఔలియా రహితుల్లాలై వారి దర్గా వరకు సాగింది. కరోనా కారణంగా గత రెండు సంవత్సరాలుగా మిలాద్ ఉన్ నబీ శాంతి యాత్రను ముస్లింలు నగరంలో నిర్వహించకపోవడంతో ఈ ఏడాది యాత్రకు ముస్లింల నుంచి విశేష స్పందన లభించింది. ర్యాలీలో ఇస్లామిక్ జెండాలు చేతపట్టిన చిన్నా రులు, తెల్లటి గుర్రాలు, ఒంటెలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ర్యాలీలో పాల్గొన్న ముస్లిం ప్రవక్త సూక్తులను పెద్ద పెట్టున స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సీరత్ కమిటీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ లతీఫ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీల నేత ఫారూకి, కార్పొరేటర్లు బర్కత్ అలీ, మొహమ్మద్ సాదిక్, టిడిపి నేత మహమ్మద్ నజీర్, కాంగ్రెస్ నేత హైదర్ అలీ సింకా, మహమ్మద్ షబ్బీర్, మెహబూబ్ షరీఫ్, మహమ్మద్ రఫీ ఆసిఫ్, తదితరులు మాట్లాడుతూ నేడు సమాజం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు జగత్ ప్రవక్త మహమ్మద్ రసూలుల్లా సల్లల్లాహు అలైహి వసల్లం వారు 1400 సంవత్సరాల క్రితమే పరిష్కారం చూపించారని ఆయన బోధనలు ప్రపంచ ప్రజలందరికీ ఆదర్శప్రాయమన్నారు. ర్యాలీ అనంతరం ఇషాక్ మదిని ఔలియా రహమతుల్లా అలై వారి దర్గా ముస్లిం మత గురువులు వద్ద ఫాతిహా నిర్వహించారు. ర్యాలీకు హాజరైన ముస్లింలకు తబరుక్ పంపిణీ చేశారు. ర్యాలీ సందర్భంగా నగర పోలీసులు గతంలో ఎన్నడూ లేనివిధంగా భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.




# వీఎంఆర్డీఏ నూతనంగా నిర్మిస్తున్న వాణిజ్య సముదాయాలను తనిఖీ

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.మల్లికార్జున

అల్లిపురం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

వీఎంఆర్డీఏ నూతనంగా నిర్మిస్తున్న వాణిజ్య సముదాయాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున తనిఖీ చేశారు. ఆదివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో రామ్‌నగర్‌లో నిర్మిస్తున్న వాణిజ్య సముదాయ భవనాలు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరతగతిన మిగతా10లో



# మహర్షి వాల్మీకి ఆదర్శప్రాయుడు

## జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాథన్

ప్రభాతవార్త, విశాఖపట్నం

మహర్షి వాల్మీకి అందరికీ ఆదర్శప్రాయుడని జిల్లా జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాథన్ అన్నారు. జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వాల్మీకి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్ పర్సన్ పల్లా చిన్నతల్లి, డిఆర్ఓ శ్రీనివాస్‌మూర్తి, సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ రమణమూర్తి, బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీదేవి, సహాయ సంక్షేమ అధికారులు, వాల్మీకి బోయ సంఘం సభ్యులు, వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.





# నగరంలో బనారస్ చిత్రం యూనిట్ సందడి

## - పాన్ ఇండియా స్థాయిలో రూపకల్పన

## - నవంబర్ 4వ తేదీన విడుదల

అల్లిపురం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

బనారస్ చిత్రం యూనిట్ ఆదివారం సాయంత్రం నగరంలో సందడి చేశారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందిన బనారస్ చిత్రం నవంబర్ 4వ తేదీన విడుదల చేయనున్నామని ప్రేక్షకులు విజయవంతం చేయాలని చిత్ర హీరో జైయిద్ ఖాన్, సోనల్ మొనిటిరియో కోరారు. బనారస్ చిత్రం ప్రమోషన్‌లో భాగంగా నగరంలో ఓ హోటల్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చిత్ర హీరో హీరోయిన్లు జైయిద్‌ఖాన్, సోనల్ మొనిటిరియో మాట్లాడుతూ బనారస్ చిత్రాన్ని కన్నడ హిందీ, తమిళ్, తెలుగు, మలయాళం, ఐదు మిగతా10లో



# వంజంగి మేఘాలకొండ ఘాట్‌లో మినీ టూరిస్ట్ బస్సు బోల్తా

## మిగిలిన పర్యాటకులంతా సురక్షితం

## - మహిళకు గాయాలు



పాడేరు, అక్టోబర్ 9, ప్రభాతవార్త

ప్రముఖ పర్యాటక కేంద్రం వంజంగి మేఘాల కొండలను తిలకించడానికి పర్యాటకులతో విశాఖపట్నం నుంచి వచ్చిన మినీ టూరిస్ట్ బస్సు వంజంగి మేఘాల కొండ ఎక్కుతున్న సమయంలో మినీ బస్సుకు సంబందించిన బ్రేకులు ఫెయిల్ కావడంతో లోయలోకి బస్సు దూసుకుపోయి బోల్తా పడింది. మేఘాల కొండలను తిలకించడానికి వస్తున్న మినీ టూరిస్ట్ బస్సులో విశాఖపట్నంకు చెందిన డ్రైవర్‌తో పాటు 14 మంది పర్యాటకులు ఉన్నారు. ఒక మహిళ భుజంకు గాయం తప్పా మిగిలిన వారంతా సురక్షితంగా ఈ ప్రమాదం నుంచి బయటపడ్డారు. వివరాల్లోకి వెళితే.. ప్రముఖ పర్యాటక కేంద్రం మేఘాల కొండను తిలకించడానికి ఆదివారం తెల్లవారుజామును 6 గంటల సమయంలో మినీ టూరిస్ట్ బస్సులో విశాఖపట్నం నుంచి పాడేరు మండలం వంజంగి మేఘాల కొండకు వస్తుండగా ఎదురుగా మిగతా10లో

## బిసి సాధికారి యాత విభాగం రాష్ట్రకమిటీ సభ్యుడిగా గుత్తిర్తి పాండురంగ

నక్కపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త

బిసి సాధికారియాత విభాగం రాష్ట్రకమిటీసభ్యుడిగా గుత్తిర్తి పాండురంగను నియమించినట్లుతేదేపా పోలిట్‌బ్యూరో సభ్యురాలు పాయకరావుపేట నియోజకవర్గఇంచార్జి వంగలపూడి అనిత తెలిపారు. విజయవాడలో జరిగిన బిసి సాధికార సమావేశంలో ఈమేరకు నియామకపత్రాన్ని పాండురంగకు అందచేసారు. శనివారం అడ్డురోడ్డుపార్టీకార్యాలయానికి వచ్చిన అనితను మర్యాదపూర్వకంగా కలిసినపాండురంగంఆమెను సన్మానించారు. ఈసందర్భంగా పాండురంగ మాట్లాడుతూ గతంలో టిడిపిపార్టీవలనే గీతవృత్తిదారులకు అన్యాయం జరిగిందన్నారు. ఇప్పుడున్న పరిస్తితులలో మావృత్తిదారులకుఎటువంటి న్యాయం జరగలేదని రాబోయే రోజుల్లో మేమంతా పార్టీ గెలుపునకు కృషిచేసి మాయాతకులస్తులకావలసిన ప్రభుత్వపధకాలు సాధించుకుంటామన్నారు. తనకు ఈబాధ్యతను అప్పగించేందుకుకృషిచేసిన గుర్రాజుపేట గ్రామమాజీసర్పంచ్ కురందాసుశ్రీనివాస్, గొంపబుజ్జి, యాతవిభాగం రాష్ట్రకన్వీనర్ ఒనుంశ్రీనుకు ధన్యవాదాలు తెలియచేసారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన టిడిపిమాజీతాజా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

## చినదొడ్డిగల్లు శాఖాగ్రంథాలయంలో వాల్మీకి జయంతి




నక్కపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త

మానవసంస్కృతితో పాటు పకృతినే వాల్మీకీపోషించారని మానవజాతికి రామాయణం సందేశం బహుముఖమని గ్రంధాలయాధికారి కెజనార్ధన్ కొనియాడారు. నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖాగ్రంధాలయంలో ఆదివారం గ్రంధాలయాధికారి కెజనార్ధన్ ఆధ్వర్యంలో మహార్షివాల్మీకీ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతిప్రజ్వలనచేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ ఆదికవి మహార్షివాల్మీకీ రామాయణంప్రభావంతో పలుభారతీయభాషల్లో విభిన్న ప్రక్రియల్లో రామకధ విరాజిల్లిందని ఈనాటివరకూ రామాయణం కోట్లాదిసహృదయుల హృదయాలను అలరిస్తూనే ఉందని జనార్ధన్ వివరించారు. ఈ కార్యక్రమంలోగ్రంధాలయఅభివృద్దిచైర్మన్ ఎఅప్పలరాజు, ఉపాధ్యాయుడు సతీష్, సిబ్బంది రమణమ్మ, విద్యార్దులుతదితరులు పాల్గొన్నారు.

## 10వ తేదీలోగా రైతులు ఈకేవైసి చేయించుకోవాలి



నక్కపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త

అక్టోబర్ 10వతేదీలోగా రైతులు ఈకేవైసి చేయించుకోవాలని వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. మండలంలోని వివిధరైతుభరోసాకేంద్రాలవద్ద సిబ్బంది రైతులకు ఈకేవైసి చేయిస్తున్నారు. రైతులు బయోమెట్రిక్ విధానంద్వారాకానీ వారియొక్క ఆధార్ లింక్, ఫోన్‌నెంబర్ ఓటిపి ద్వారా ఈకేవైసి చేయించుకోవాలని తెలిపారు. వ్యవసాయశాఖపధకాలు సున్నావడ్డీ పంటరుణాలు వైఎ స్సార్ ఉచితపంటల భీమా రైతుభరోసా, పండించిన పంటని ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నా అలాగే ఇన్‌పుట్ సబ్సిడీ అందాలంటే ఈకేవైసి నమోదుచేయించుకోవాలన్నారు. అందులో భాగంగా ఆర్‌బికె సిబ్బంది ఆయాగ్రామాలలో రైతులకుఈకేవైసి చేయిస్తున్నారు. ఈ రోజు వివిధ రైతుభరోసాకేంద్రాలలో క్షేత్రపర్యటన చేసి సిబ్బందికి తగిన సూచనలు అందచేసారు. ఈపర్యటనలో వ్యవసాయఅధికారి ఉమాప్రసాద్, ఆయారైతుభరోసా కేంద్రాలసిబ్బంది వాలంటీర్లు రైతులు పాల్గొన్నారు.

## మానవజీవితాన్ని సంస్కరించగల మహాకావ్యం వాల్మీకీ రామాయణం




పాయకరావుపేట, అక్టోబర్ 9 ప్రభాతవార్త

మానవజీవితాన్ని సంస్కరించగల మహాకావ్యం వాల్మీకీరామాయణమని నక్కపల్లి హైస్కూలు తెలుగు ఉపాధ్యాయుడు ఎన్‌వివిఎస్ ఆచార్యులు అన్నారు. ఆదివారం తెలుగు మాసాలనుఅనుసరించి ఆశ్వయుజ శుద్దపౌర్ణమి నాడు నిర్వహించే వాల్మీకీజయంతి వేడుకలు పాయకరావుపేశాఖాగ్రంధాలయంలో గ్రంధాలయాధికారి వామాలలక్ష్మణరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఆచార్యులు వాల్మీకీ చిత్రపటానికి జ్యోతిప్రజ్వలన గావించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవహృదయాలనుండి ఎన్నటికీ చెరగని కధరామాయణమనిఅమ్మానాన్నల అనురాగం పుత్రుల అభిమానం, అన్నదమ్ములఅనుభందం, భార్యాభర్తలసంభందం, గురువులపట్ల భక్తిభావం. శిష్యానురక్తి, ధర్మబలం, స్నేహఫలం. వినయంతో ఒదగడం, వివేకంతఎదగడం వంటి ఎన్నో జీవనోపార్యాలను వాల్మీకీ తనరామాయణం రచనలో చూపించారన్నారు. ప్రపంచ సాహిత్యంలోనే రామాయణం వంటి రచన నభూతోనభవిష్యత్ అని తరతరాలవారికిఆదర్శంగా నిలిచిందని అన్నారు. వాల్మీకీ విశ్వమానవ హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారనిఆచార్యులు ఈసందర్భంగా పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గ్రంధాలయకమిటీసభ్యులుదాడికన్నారావు, నరశింహమూర్తి, జీతాతారావు, కెనాగేశ్వరరావు, అమ్మోజీరావు, సత్తిబాబుతదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు గోతుల్లో ఇరుక్కున్న కారు

### ప్రాణం పోతేగాని కల్వర్టు కట్టరా - అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం

పాయకరావుపేట, అక్టోబర్ 9 ప్రభాతవార్త



ప్రమాదం అంచున ప్రయాణం అనే శీర్షికపై ప్రభాతవార్త ఆదివారం ఒక కథనాన్ని ప్రచురించిన విషయం తెలిసిందే. అదే కల్వర్టు గోతిలో ఒక కారు ఇరు క్కుని ప్రమాదానికి గురైంది. అదృష్టవశాత్తూ ప్రయాణీకులకు ఏమీ జరగలేదు. కారుకు నష్టం ఏర్పడింది. రోజూ ఎన్నో ప్రమాదాలు ఈ కల్వర్టుగోతిలో ఇరుక్కుని ప్రయాణికులు ఇబ్బందిపడుతూ ప్రమాదాలు కొనితెచ్చు కుంటున్నారు. ఈ కల్వర్టులో పడి ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్న విషయం ఇటు అధికారులకు అటు ప్రజాప్రతి నిధులకు తెలిసినప్పటికీ నామమాత్రంగా మాట్లాడుతున్నా ంగానిసీరియస్‌గా స్పందించడంలేదు. ఇలా ఎంతమంది ప్రమా దాలకు గురై గాయాలబారిన పడిప్రాణాలు కోల్పోతే అధికారులు స్పందిస్థారో అని ప్రజలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

## వెంకటేశ్వరకాలనీవాసుల ఆధ్వర్యంలో వీర్రాజుకు ఘనసత్కారం



గాజువాక, అక్టోబర్ 9, ప్రభాతవార్త

వెంకటేశ్వరాకాలనీవాసులు ఆధ్వ ర్యంలో ఎల్‌ఐసీలో డవలప్‌మెంట్ ఆఫీసరుగా పనిచేసి పదవి విరమణ పొందిన ఎ.వీర్రాజును వెంకటేశ్వరకాలనీ కమిటీ హాల్‌లో ఆదివారం ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన కాలనీకి అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు పద్మావతి, మహిళ మండలి సభ్యులు, సన్మాన గ్రహిత వీర్రాజు శ్రీమతి వీరభద్రకుమారి, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వీరితో పాటూ సీపీఎం నాయకులు సత్యవతి, కార్పొరేటర్ గంగారాంలు కూడా పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కరాటే పోటీల ట్రోఫీని ఆవిష్కరించిన ఎంపీ జీవీఎల్, హీరో సుమన్



గాజువాక, అక్టోబర్ 9, ప్రభాతవార్త

విశాఖపట్నం మేఘాలయ హోటల్‌లో సౌత్ ఇండియా వడాకాయ్ కరాటేడు అసోసియేషన్ అధ్యక్షులు సతీష్‌కుమార్ అధ్యక్షతన డిసెంబర్‌నెలలో జరగబోవు వైజాగ్ ఓపెన్ నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ ట్రోఫీను దక్షిణాది రాష్ట్రాల విప్, రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు, సౌత్ ఇండియా వాడొకై కరాటే అసోసియేషన్ చైర్మన్ సుమన్ ఆవిష్కరించారు. ఈ యొక్క పోటీలు డిసెంబరు నెలలో స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో జరగనున్నాయని ఛీఫ్ ఆర్గనైజరీ చిగురుపల్లి సతీష్‌కుమార్ తెలియజేశారు. కార్యక్రమంలో బొడ్డేపల్లి రఘు, ఎయిర్‌పోర్టు అడ్వైజర్ కమిఈ మెంబరు కరణంరెడ్డి నరసింగరావు, జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ యాదగిరి శ్రీనివాసరావు, రాము, నూకరాజు తదితరులు పాల్గొన్నార

## ఎయిర్‌పోర్టు అడ్వైజర్ కమిటీ మెంబర్ కెఎన్ఆర్‌ను సత్కరించిన ఎంపీ జీవీఎల్, హీరో సుమన్




గాజువాక, అక్టోబర్ 9, ప్రభాతవార్త

గాజువాకకు చెందిన బీజెపి నేత కరణంరెడ్డి నరసింగరావు ఇటీవల విశాఖపట్నం ఎయిర్‌పోర్టు అడ్వైజర్ కమిటీ మెంబరుగా నియమితులయ్యారు. ఆయనను సౌత్ ఇండియా వడోకాయ్ కరాటేడు సంఘం అధ్యక్షులు సతీష్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దక్షిణాది రాష్ట్రాల విప్, రాజ్యసభ సభ్యులు ఎంపీ జీవీఎల్ నరసింహారావు, ప్రముఖ సినీ హీరో సుమన్ కరణంరెడ్డి నరసింగరావు, జ్యోతి దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జీవీఎల్ మాట్లాడుతూ క్రీడాకారులతో పాటూ పలు రంగాలలో ఉన్న పేదవారిని ఆదుకునే మానవతావాది కెఎన్ఆర్ అని రాబోయే రోజుల్లో ఇంకా కష్టపడి మరిన్ని ఉన్నత పదవులును అదిరోహించాలని అన్నారు. నరసింగరావు మాట్లాడుతూ తనకు పదవి రావడానికి కేంద్ర మంత్రితో మాట్లాడి అన్ని విధాల సహాయం చేసిన రాజ్యసభ ఎంపీ జీవీఎల్‌కుధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కోచ్లు రాము, నూకరాజు, రిఫరీలు, జడ్జీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## గొల్లలపాలెంలో పర్యటించిన ఎమ్మెల్యే గణబాబు



గాజువాక, అక్టోబర్9, ప్రభాతవార్త

కోరమండల్ ఫెర్టిలైజర్స్ పరిశ్రమ నుంచి నిన్న రాత్రి వెలువడిన కాలుష్యం వల్ల గొల్లలపాలెం ప్రాంతంలో స్ధానికులకు ఆ కాలుష్యం గాలి పీల్చడం వల్ల వాంతులు, కళ్ళు మంటలుతో అస్వస్ధతకి గురి అయ్యారు అనే విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే గణబాబు ఆదివారం ఆ ప్రాంతంలో పర్యటించారు. అక్కడ ఉన్న స్ధానికులతో మాట్లాడి సమస్య తీవ్రతను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారితో మాట్లాడి సరైన చర్యలు తీసుకొని వదిలిన పొగ వల్ల ఆరోగ్యహాని ఉంటుందో లేదో తెలుసుకొని స్ధానికులకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు రామ్మోహన్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నీటమునిగిన ప్రాంతాల్లో పర్యటించిన కార్పొరేటర్ గోవిందరెడ్డి



గాజువాక, అక్టోబర్ 9, ప్రభాతవార్త

జీవీఎంసీ 69వ వార్డు హరిజగజగ్గయ్యపాలెంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు సచివాలయం పరిసర ప్రాంతం మొత్తం నీటమునిగింది. సమాచారం తెలుసుకున్న వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి ఆదివారం ఆ ప్రాంతాన్ని జీవీఎంసీ అధికారులతో కలిసి పర్యటించారు. వెంటనే అధికారులను అప్రమత్తం చేసి జేసీబీతో నీరు పల్లానికి పోయే విధంగా చర్యలు చేపట్టారు

## బకాయిలు చెల్లించండి - పంచాయతీ అభివృద్ధికి సహకరించండి

### పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు

అరకులోయ, అక్టోబర్ 9, ప్రభాతవార్త



మండలంలోని పెదలబుడు మేజర్ పంచాయతీకి ప్రభుత్వ భవనాల ఇంటి పన్నుల బకాయి సుమారు 9 కోట్లు కు పైగా ఉందని, తక్షణమే ఆయా బకాయిలును చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు కోరారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ పంచాయతీ కి ప్రభుత్వ భవనాల ఇంటి పన్ను సుమారు 9 కోట్ల 39 లక్షల వరకు ఉందని, దీని కారణంగా పంచాయతీ అభివృద్ధి చెందడం లేదన్నారు. ఐటిడిఏ ట్రైబుల్ మ్యూజియం 20 సంవత్సరాలు నుండి బకాయిలు చెల్లించలేదని, ఇప్పటి వరకు 6 కోట్లు రూపాయిలు బకాయి ఉందని చెప్పారు. అలాగే ఏపి టూరిజం హరిత హిల్ (మయూరి) ఏపి టూరిజం హరిత వేలీ (యాత్ర నివాష్ పున్నమి) 2,47,90,078 రూపాయిలు బకాయి ఉందని చెప్పారు. అదే విదంగా ఆర్ అండ్ బి మరియు భవనాలు శాఖ, డిప్యూటి ఇంజనీరు పిఆర్, ఐటిసి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, జిల్లా మలేరియా కార్యాలయం, అగ్రికల్చర్ కార్యాలయం, సెరికల్చర్ కార్యాలయం, జీసిసి మరియు సబ్బుల ప్యాక్టరీ, ఐసిడియస్ కార్యాలయం, పిటిజి స్కూలు, సూపరిడెంట్ ఆఫ్ పోలీస్ మరియు పోలీస్ క్వార్టరు, ఎంపిడిఓ కార్యాలయం, అసిస్టెంట్ ఇంజనీరింగు, టెలిపోన్ ఎక్సేంజి, డిఎఫ్ఓ పాడేరు, ఆర్‌టిసి కాంప్లెక్స్, ఎయిర్ టెల్ ఎక్సేంజి, సిఈఓ జిల్లా పరిషత్, మండల ప్రజాపరిషత్ ఎంపిడిఓ కార్యాలయం, సిపిహెచ్ స్కూలు, లైజినింగ్ కార్యాలయం కాఫీ బోర్డు, జీసిసి భారత పెట్రోల్ బంకు తదితర ప్రభుత్వ శాఖలు ఇప్పటి వరకు బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. కోట్ల రూపాయిల్లో ఉండడం వలన పంచాయతీ పరిదిలో ఉన్న 22 గ్రామాల్లో సమస్యలు పరిష్కరించలేకపోతున్నామని సర్పంచ్ దాసుబాబు వాపోయారు. ఇప్పటికైనా ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు పంచాయతీకి చెల్లించాల్సిన బకాయిలు తక్షణమే చెల్ ్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. పంచాయతీలో తాగునీరు, కాలువలు, శానిటేషన్, వీధి దీపాల సమస్యలు పరిష్కరించాల్సి ఉందని చెప్పారు. అలాగే పంచాయతీలో నిధులు ఉంటే కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఇదిలా ఉండగా అరకులోయ లోని ప్రముఖ సందర్శిత ప్రాంతమైన గిరిజన మ్యూజియం కు వచ్చే ఆదాయంలో పంచాయతీ అభివృద్ధికి 30 శాతం ఇస్తే బాగుంటుందని, ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేసారు. అదే విదంగా గిరిజన మ్యూజియం ప్రాంగణంలో ఉన్న పార్కింగ్ ఆదాయం పంచాయతీ కి ఇచ్చి ఉంటే అభివృద్ధి పనులు చేపట్టడానికి వీలుగా ఉండేదని సర్పంచ్ దాసుబాబు పేర్కొన్నారు. ఏది ఏమైనప్పటికీ పంచాయతీ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని సర్పంచ్ స్పష్టం చేసారు.

## వర్షాలకు నేలమట్టమైన పిరిబంధ పాఠశాల భవనం

### నూతన భవనం మంజూరు చేయాలని సర్పంచ్ చినబాబు డిమాండ్



అరకులోయ, అక్టోబర్ 9, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకులోయ మండలంలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని సుంకరమెట్ట పంచాయతీ పరిదిలోకి వచ్చే పిరిబంధ పాఠశాల భవనం నేలమట్టమైంది. మండలంలో ఏకదాటిగా వర్షాలు కురుస్తుండడం, దానికి తోడు భవనం పాతది కావడంతో నేలమట్టమయ్యింది. విషయం తెలుసుకున్న పంచాయతీ సర్పంచ్ గెమ్మెలి చినబాబు పిరిబంధ చేరుకుని కూలిన పాఠశాల భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం పాఠశాల భవనం కూలడంతో పెను ప్రమాదం తప్పిందన్నారు. పాత పాఠశాల భవనం స్ధానంలో నూతన భవనాన్ని మంజూరు చేయాలని గతంలో పలు మార్లు అధికారులకు విన్నవించుకోవడం జరిగిందని, అయినప్పటికీ ఫలితం లేకపోయిందని చెప్పారు. ఇప ్పటికైనా నూతన పాఠశాల భవనం మంజూరు చేసి పనులను ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేసారు. విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పు తీసుకొస్తున్నామంటున్న ప్రభుత్వం, ఆదివాసీ పివిటిజి గిరిజనల విషయంలో మాత్రం చవితి తల్లి ప్రేమను చూపిస్తుందని ఆరోపించారు. విద్యా వ్యాపారంలో భాగంగా కేవలం ప్రచారానికి మాత్రమే పరిమితమవుతుందన్నారు. పిరిబంధ గ్రామంలో 50 కుటుంబాలు జీవిస్తున్నాయన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఇప్పటికే అనే చోట్ల పాడైన భవనాల్లోనే పాఠశాలల నిర్వహన కొనసాగుతుందని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పాత పాఠశాలల భవనాల స్ధానంలో నూతన భవనాలను మంజూరు చేసి పనులును ప్రారంభించాలన్నారు. భవనాన్ని పరిశీలించిన వారిలో పి జానిబాబు, కె ఆనందరావు, కె జానిబాబు, రది తదితరులు పాల్గొన్నారు.

## ఆమ్‌టెక్ ఇండియా ఎగ్జిబిషన్‌కు పిలుపులు



పరవాడ, అక్టోబర్ 9, ప్రభాతవార్త

అంతర్జాతీయ ఫార్మారంగ ప్రయోగశాలల సంభందిత పరికరాల ఎగ్జిబిషన్‌కు రావాలని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖా మంత్రి అమర్‌నాథ్‌ను ఆహ ్వానించామని మండలప్రాదేశక సభ్యులు(జెడ్‌పిటిసి) పైల సన్యాసిరాజు తెలిపారు. ఆదివారం జెడ్‌పిటిసి రాజు మాట్లాడుతు ఫార్మా రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆంతర్జ ాతీయ స్ధాయిలో ఉపయోగిస్తున్న, ఉపయోగపడనున్న పరికరాలతో ఫార్మాసిటిలో అమ్‌టెక్ ఇంటియా వారి ఆధ్వర్యంలో ఈనెల 11,12,13 తేదిల్లో ప్రత్యేక ఎగ్జిబిషన్ కార్య క్రమంనిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు రాష్ట్ర మంత్రి అర్‌నాథ్‌తో పాటు పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌కు కూడా ఫార్మా పరిశ్రమల ప్రతినిధులు, అమ్‌టెక్ ఇండియా ప్రతినిధులతో కలసి ఈ కార్యక్రమంకు ఆహ్వానించామని తెలిపారు. మంత్రి, ఎమ్మెల్యేలను కలసిన వారిలో జెడ్‌పిటిసితో పాటు ఫార్మా పరిశ్రమల ప్రతినిధులు సుబ్బారావు, శివరామ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## విదేశీ వ్యవహారాల కమిటీ సమావేశానికి అరకు ఎంపి మాధవి

కొయ్యూరు, అక్టోబర్9, ప్రభాతవార్త



విదేశీవ్యవహారాల కమిటీ సమావేశంలో పాల్గొనేందుకు గాను ఆదివారం అరకు ఎంపి గొడ్డేటి మాధవి బయలుదేరివెళ్లారు. ఈమేరకు విశాఖపట్నం ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టు నుండి ఢిల్లీ బయలుదేరిన ఆమె రెండురోజుల పాటు ప్రజలకు, పార్టీశ్రేణులకు అందుబాటులో ఉండలేనట్టు ఎంపిమీడియా ఇన్‌ఛార్జి రామ్ ఒకప్రకటనలో తెలిపారు. దీనిని పార్టీ కార్యక ర్తలు, ప్రజలు గమనించాలని ఈ ప్రకటనలో కోరారు.

## నేడు జికెవీధిలో గడప గడపకూ మన ప్రభుత్వం



గూడెంకొత్తవీధి, అక్టోబర్ 9, ప్రభాతవార్త

ఈనెల10 సోమవారం మండలకేంద్రంలో గడప గడపకూ మనప్రభుత్వం నిర్వహించనున్నట్టు వైసిపినేతలు ఒకప్రకటనలో తెలిపారు. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి పాల్గొననున్న ఈ కార్యక్రమానికి మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, నేతలు విధిగా పాల్గొనాలని వారు తెలిపారు.

## భారీ వర్షాలతో కూలిన ఇంటి గోడ



గూడెంకొత్తవీధి, అక్టోబర్ 9, ప్రభాతవార్త

ఇటీవల తుఫాన్‌ప్రభావంతో కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలకారణంగా మండలంలోని ఆర్వీనగర్ గ్రామానికి చెందిన నిరుపేద సావిత్రికి చెందిన ఇంటిగోడ కూలిపోయింది. దీనితో కఠికపేదరాలైన సావిత్రి కుటుంబం నిరాశ్రయంగా మారి పోయింది. తమకు ప్రభుత్వం ద్వారా ఆర్ధికసాయమందించి ఆదుకోవాలని బాధితకుటుంబం ప్రాధేయపడుతోంది.

## అల్లూరి పార్కు సంరక్షకులకు నియామక పత్రాలు

గొలుగొండ అక్టోబర్ 9, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా గొలుగొండ మండంలో ఉన్న అల్లూరి స్మారక ప్రదేశంలో పనిచేస్తున్న సంరక్షకులకు అవుట్‌సోర్సుగా నియామక పత్రాలను నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ ఎఎల్‌పురంలో శనివారం అందజేసారు. ఈమేరకు ఉపముఖ్యమంత్రి రాజన్నదొర ఇచ్చి హామీని నిలబెట్టుకున్నారని అన్నారు. ఏళ్ళతరబడి పార్కు సంరక్షకులుగా పనిచేస్తున్న ముగ్గురు పనివారని అవుట్‌సోర్సుగా నియవిస్తు ఉత్తర్వులు జారీ చేయడం జరిందన్నారు. ఎంపి సత్యవతి ఉత్తర్వులను తనకు అదించారని నేడు సంరక్షులకు అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పఠాన్‌శెట్టికి కృతజ్ఞులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ చిటికెల భాస్కరనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, జెడ్పిటీసి సుర్ల వెంకట గరిబాబు, ఎంపిపి గజ్జలపు మణికుమారి, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు లోచల సుజాత, మఖ్యనాయుకలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంతోష్‌నగర్‌లో అన్నసంతర్పణ



అల్లిపురం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

విజయదశమి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా కైలాసపురంరోడ్డులో సంతోష్‌నగర్‌లో సంతోష్ రక్షక్ జూనియర్ యూత్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద ఆదివారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సంతోషనగర్, శాంతినగర్, లక్ష్మీనారాయణ పురం, ప్రాంతాల నుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సంతోష్‌నగర్ ప్రజలు యువకులు మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## సామాజిక సౌకర్యాలతో శివారు ప్రాంతాలు అభివృద్ధి

### ఎస్‌వీపీ హోటల్ ప్రారంభోత్సవంలో శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం



ఆరిలోవ, అక్టోబర్ 9, ప్రభాతవార్త

విశాఖ నగర శివారు ప్రాంతాలు సంపూర్ణ అభివృద్ధి చెందాలంటే సామాజిక అవసరాలకు సంబంధించిన సౌకర్యాలు మెరుగుపడాలని రాష్ట్ర శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఈమేరకు ఆరిలోవ హెల్త్ సిటీ వద్ద శ్రీకాంత్ నగర్ లే-ఆవుట్‌లో ఆదివారం నూతనంగా నిర్మించిన ఎస్‌వీపీ హోటల్ అండ్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తమ్మినేని సీతారాం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో హోటళ్లకు మంచి డిమాండ్ ఉందని, అయితే హెల్త్ సిటీలో రోగుల అవసరాల నిమిత్తం ఆరిలోవ ప్రాంతంలో హోటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతాలు బాగా వెనకబడి



ఉన్నాయని, రాష్ట్ర వికేంద్రీకరణ ద్వారా అభివృద్ధి సాదించగలమని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్రలో ప్రజలు ఉపాధి, పేదరికం వలన ఇతర ప్రాంతాలకు వలస పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ హోటల్ ఆధునికంగా నిర్మించిన అధినేత పప్పల సత్య నారాయణను ప్రత్యేకంగా అభినం దించారు. వీఎంఆర్డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల, వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్, మాజీ మార్కెటింగ్ చైర్మన్ రాజబాబు సమావేశం అనంతరం హోటల్ అధినేత పప్పల సత్యనారాయణ దంపతులకు స్పీకర్‌తో కలిసి ఘనంగా సన్మానించారు.

## విద్యుత్ శాఖ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

అల్లిపురం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

విద్యుత్ శాఖ ఎపి పవర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం రత్నగిరినగర్ పలకలూరు రోడ్డు గుంటూరులోని విజ్ఞాన్ కాలేజీకి గుంటూరు క్లబ్ నందు రాష్ట్ర అధ్యక్షులు వివి మహేశ్వరరెడ్డి అధ్యక్షతన జరిగింది. విశిష్ట సలహాదారు ఎం.అర్జునుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వి శేషారెడ్డి, రాష్ట్ర డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ డిస్కామ్, ట్రాన్స్ కో మరియు జెన్ కో నాయకులు హాజరయ్యారు. సమావేశంలో నివేదికలు, చర్చలు అనంతరం 2023-24 సంవత్సరాలకు గాను అసోసియేషన్ కార్యవర్గాన్ని ఎన్నికలు అధికారి పి.నరసింహమూర్తి పూర్వపు అడ్వైజర్ ఏపిఎస్‌పిడిసిఎల్ పర్యవేక్షించడం జరిగింది. ఈ నేపధ్యంలో రాష్ట్ర అధ్యక్షులు మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ఎపిట్రాన్స్‌కోలోని నెట్‌వర్క్‌ను బలోపేతం చేయాలని వ్యవసాయ సర్వీసులు త్వరగా రిలీజ్ చేయడానికి అవసరమైన ట్రాన్స్ ఫార్మర్లు, లైన్ సామగ్రిని వెంటనే సమకూర్చాలని కోరారు. జూనియర్ ఇంజనీర్లకు అసిస్టెంట్ ఇంజీర్లకు మధ్య ఉన్న ఇంక్రిమెంట్ల వ్యత్యాసాన్ని 15 నుంచి 5కు తగ్గించాలని, విద్యుత్ సవరణ చట్టం-2022ను కేంద్ర ప్రభుత్వ వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వి శేషారెడ్డి మాట్లాడుతూ పనిభారం ఎక్కువైనందున, 20వేల సర్వీసులు కంటే ఎక్కువుగా ఉన్న సెక్షన్‌లను విభజించి కొత్త సెక్షన్‌లను ఏర్పాటు చేయాలని రాష్ట్రంలో విద్యుత్ సంస్థలలో గల ఖాళీ పోస్టులను త్వరితగతిన భర్తీ చేయాని అలాగే రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలకు ఇతర ప్రభుత్వ శాఖల మాదిరిగానే జిల్లా కేంద్రాలలో కొత్త సర్కిల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య సలహాదారు ఎ.సుబ్బారావు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలలో ఉన్న డిప్లొమా ఇంజనీర్లు అందరూ కృషి చేసి వ్యవసాయదారులకు 9 గంటలు అంతరాయం లేకుండా విద్యుత్ అందించాలని అలాగే నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసి వినియోగదారులకు అత్యున్నత సేవలందించాలని కోరారు. ఎన్ని సమస్యలు ఉన్నా, ఉన్న సిబ్బందితో కష్టపడి పనిచేసి సంస్థలలో నష్టాలు తగ్గించి విద్యుత్ సంస్థలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో పౌర్ణమి పూజలు



అల్లిపురం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

బురుజుపేటలో వేంచేసిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ఆదివారం పౌర్ణమి సందర్భంగా శ్రీ చక్రానవ వర్ణార్చన లక్ష్మీహోమం ఉదయం 9 గంటలకు నిర్వహించబడినది ఈ పూజలో నలుగురు ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహాణాధికారిణి కె శిరీష, సహాయ కార్యనిర్వహాణాధికారి వి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో అవస్థలు పడుతున్న పట్టణ వాసులు

నక్కపల్లి, అక్టోబర్ 9, ప్రభాతవార్త

గత నాలుగురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో పలువురు వీధులు జలమయమయ్యాయి. కాలువల్లో వస్తున్న నీరు రోడ్లపైకి రావడంతో రోడ్లపై నడిచే వారు ఇబ్బందులు పడుతున్నారు. కాలువల్లో నిల్వ ఉన్న మురుగునీరు రోడ్లపైకి రావడం వల్ల అంటు వ్యాధులు ప్రభలుతాయనే ఉద్దేశ్యంతో పట్టణ వాసులు భయాందోళనకు గురవుతున్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

## మున్సిపల్ సమావేశంలో పలు సమస్యలపై చర్చ

నక్కపల్లి, అక్టోబర్ 9, ప్రభాతవార్త

మున్సిపల్ సర్వసభ్యసమావేశంలో పలు సమస్యలపై చర్చించారు చైర్‌పర్సన్ రమాకుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మున్సిపాలిటీల్లో ఆరోగ్యభద్రతా సిబ్బందిఇక పంపిణీ చేసే వస్తువుల్లో నాణ్యత లోపం ఉన్నట్లు వైస్ చైర్మన్ గుప్త సభ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన రమాకుమారి ఆ వస్తువులను సరఫరా చేసే కాంట్రాక్టర్‌లను బ్లాక్ లిస్టులోపెట్టాలని, పారిశుద్య కార్మికులకు వెంటనే ఆవస్తువులను వెంటనే కొని ఇవ్వాలని ఆదేశించారు.స్పందించిన అధికారులు తక్షణమే చర్యలు చేపడతామని సభలో సభ్యులకు తెలిపారు. ప్రధానంగా పారిశుద్య కార్మికులకు పంపిణీ చేసిన ఆరోగ్య భద్రతా వస్తువులను కాంట్రాక్టర్ పంపిణీ చేశారా లేదా అనే విషయంపై చర్చించారు. వైస్‌చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, గుప్తాలు ఈ విషయంపై పెద్దఎత్తున చర్చించారు.

## రైతు భరోసా కేంద్రాలపై ఆసక్తి చూపుతున్న ఆసియా దేశాలు

7వపేజీ తరువాయి

చర్యలు చేపట్టడం ద్వారా వారికి ఎంతగానో మేలు చేసినట్లవుతుందని పేర్కొన్నారు. నడవడం కన్నా.. రాహుల్‌కు విదేశ పర్యటనలకు వెళ్ళకుండా వుండడమే కష్టమట కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 150 రోజులు భారత్ జోడో యాత్ర ఆ పార్టీ ముఖ్య నేత రాహుల్ గాంధీని విదేశీ పర్యటనలకు వెళ్లకుండా నిలువరించేందుకు చేసే ప్రయత్నమేనని విజయసాయిరెడ్డి అన్నారు. రాహుల్ గాంధీకి నడవడం కన్నా విదేశీ పర్యటనలకు వెళ్లకుండా ఉండటమే ఉండటమే కష్టమైన పని అని ఎద్దేవా చేశారు. విదేశీ పర్యటనలకు వెళ్లకుండా రాహుల్ గాంధీ ఇండియాలో ఎక్కువ సమయం ఉన్న సందర్భం ఇదేనని అన్నారు.

## విశాఖ గర్జనను విజయవంతం చేయాలి

7వపేజీ తరువాయి

చేసి విశాఖను పరిపాలన రాజధానిగా చేయాలన్న ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను రాష్ట్రం నలు దిక్కులకు తెలియజేయాలని అమర్నాధ్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా రైతుల పాదయాత్రను విరమించుకోవాలని యాత్ర విరమించుకునే వరకు విజ్ఞప్తి చేస్తూనే ఉంటానని అమర్నాధ్ స్పష్టం చేశారు. ఈ యాత్రకు కర్త కర్మ క్రియ అయి నడిపిస్తున్న చంద్రబాబు నాయుడు వాస్తవ పరిస్థితులను గ్రహించి యాత్రను విరమింపజేయాలని ఆయన సూచించారు. విశాఖను సిటీ ఆఫ్ డెస్టినీ అని ప్రముఖులు ఏనాడో గుర్తించారని అన్ని రకాల అవకాశాలను అలవాలమైన విశాఖ నగరాన్ని రాజధానిగా చేయడానికి చంద్రబాబునాయుడు ఎందుకు అంగీకరించడం లేదో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. వికే ంద్రీకరణకు మద్దతుగా ఎమ్మెల్యేలు చేసిన రాజీనామాలపై తెలుగుదేశం, బిజెపి నాయకులు చేసిన వ్యాఖ్యల పట్ల అమర్నాధ్ స్పందిస్తూ ఉత్తరాంధ్ర ప్రజలన్నా ప్రజాప్రతినిధులన్నా ఈ రెండు పార్టీల నాయకులకు చులకన అని అన్నారు. చంద్రబాబునాయుడు ఎన్డీఏ కన్వీనర్‌గా ఉన్నప్పుడు మూడు కొత్త రాష్ట్రాలు ఏర్పడ్డాయని ఆ రాష్ట్రాల్లో కొత్తగా రాజధానులు నిర్మించలేదని, ఉన్న నగరాలను అభివృద్ధి చేసి రాజధానులుగా కొనసాగిస్తున్న విషయం చంద్రబాబుకు తెలియదా అని ఆయన ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి అడ్డుపడుతున్న టీడీపీ, బిజెపి అధినాయకులకు ఆ పార్టీలకు చెందిన ఈ ప్రాంత నాయకులు ఎలా ఊడిగం చేస్తున్నారని అమర్నాధ్ ప్రశ్నించారు. -పెయిడ్ ఆర్టిస్టులు పాదయాత్ర విరమించాలి

## గడప గడపకూ.. ఈర్లె అనురాధ

7వపేజీ తరువాయి

పథ కాలను వివరిస్తూ... ఇంకా అర్హులైన లబ్దిదారులుంటే.. తక్షణం ప్రభుత్వం సంక్షేమ పథకాలకు దరఖాస్తుచేసుకోవాల్సిందిగా తెలియజేశారు. గొండుపాలెం గ్రామంలో గౌరినాయుడు అనే లబ్దిదారుడికి అనురాధ చేతులమీదుగా పెన్షన్ సొమ్మును అందజేశారు. ఎటువంటి సందర్భంలోనైనా.. మీ కుటుంబానికి నేను తోడుగా వుంటానంటూ ఈర్లె అనురాధ ఆ కుటుంబానికి అభయమిచ్చారు.

## వీఎంఆర్డీఏ నూతనంగా నిర్మిస్తున్న వాణిజ్య సముదాయాలను తనిఖీ

7వపేజీ తరువాయి

పూర్తి చేయాలని నిర్మాణ పనులలో నాణ్యత లోపం లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నాలుగు అంతస్తులు వాణిజ్య పముదాయం, ఐదు అంతస్తులు వాణిజ్య సముదాయాలను ఈనెల 30వ తేదీ లోగా పూర్తి చేయాలన్నారు.

### సీ హారియర్ మ్యూజియం పరిశీలించిన కలెక్టర్

ఆర్కే బీచ్‌లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సీ హారియర్ మ్యూజియంను ఆదివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డా.ఎ మల్లికార్జున పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు వేగవంతం చేయాలని వచ్చే వారం నాటికి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

### ఆర్కే బీచ్‌లో ఏర్పాటు చేసిన కొబ్బరి, ఇతర చెట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఆర్కే బీచ్‌లో ఇటీవల నాటిన కొబ్బరి, ఇతర చెట్లను జిల్లా కలెక్టర్ ఆదివారం సాయంత్రం పరిశీలించారు. పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడంలో భాగంగా బీచ్ పరిసర ప్రాంతాల్లో ఎక్కడైన మొక్కలు నాటేందుకు అనువైన ప్రదేశాలను గురించి వీఎంఆర్డీఏ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం నాటిన చెట్లను సంరక్షించాలని ఆధికారులకు సూచించారు.

## నగరంలో బనారస్ చిత్రం యూనిట్ సందడి

7వపేజీ తరువాయి

భాషల్లో విడుదల చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఈ చిత్ర ట్రైలర్ కు విశేష ఆదరణ వచ్చిందన్నారు. ప్రేమ ఎమోషనల్, కామెడీతో కూడిన సన్నివేశాలు ఈ చిత్రం అద్భుతంగా రూపొందించబడింది అన్నారు. దర్శకుడు జయతీర్థ మంచి కథను అందించడంతో పాటు అద్భుతంగా ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. కుటుంబ సమేతంగా చూడదగిన మంచి ఎంటర్టైన్మెంట్ మూవీ అన్నారు. తాము తొలిసారిగా విశాఖ నగరంకు వచ్చామని, ఎంతో అందంగా ఈ నగరం ఉందని తమ మనసుకు బాగా దగ్గర అయిందన్నారు. తెలుగు సిని పరిశ్రమలో జూనియర్ ఎన్టీఆర్, రామ్‌చరణ్, అల్లు అర్జున్ తమకు ఇష్టం అన్నారు. బనారస్ చిత్రాన్ని ప్రేక్షకులు అందరూ ఆదరించి విజయవంతం చేయాలని కోరారు. అనంతరం చిత్ర యూనిట్ సభ్యులు సీఎంఆర్ ఐనాక్స్‌లో సందడి చేశారు.

## వంజంగి మేఘాలకొండ ఘాట్‌లో మినీ టూరిస్ట్ బస్సు బోల్తా

7వపేజీ తరువాయి



వస్తున్న ఆటోను తప్పించే ప్రయత్నం చేస్తుండగా మినీ బస్సు బ్రేకులు ఫెయిల్ అయ్యాయి. దీంతో అదుపు తప్పిన మినీ బస్సు వంజంగి ఘాట్‌లో ఉన్న లోయలోకి దూసుకుపోయి బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదం గమనించిన స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన సంఘటనా ప్రదేశానికి చేరుకున్నారు. బస్సు ప్రమాదంలో ఉన్న 14 మంది కూడా విశాఖపట్నంకు చెందిన వ్యక్తులే. ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఇందులో విశాఖపట్నం ఆదర్శనగర్‌కు చెందిన బసవబోయిన గౌరీ (30) అనే మహిళలకు కాలర్‌బోన్ గాయం కావడంతో పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో ప్రధమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం విశాఖకు తరలించారు. బస్సు ప్రమాదంలో ఒక మహిళకు గాయం తప్పా అందరూ సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారని దీనిపై బస్సులో ఉన్న వారందరినీ జిల్లా ఆస్పత్రికి తరలించి ఎవరికీ ఎటువంటి గాయాలు లేకపోవడంతో పర్యాటకులంతా విశాఖపట్నం వెళ్లి పోయారని బస్సు ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పాడేరు పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు స్థానిక విలేకరులకు తెలియజేశారు. మినీ బస్సు డ్రైవర్ చాకచక్యంగా బస్సును కంట్రోల్ చేస్తూ ఉండటంతో పెద్ద ప్రమాదం తప్పిందని ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు. బస్సు దూసుకువెళ్తున్న సమయంలో బోల్తాపడుతూ లోయలోకి వెళితే ఈ బస్సు ప్రమాదం తీవ్రతరంగా ఉండేదని ఎస్ఐ స్పష్టం చేశారు.

## సందడి చేసిన పూర్వపు విద్యార్థులు



నక్కపల్లి, అక్టోబర్ 9, ప్రభాతవార్త

నక్కపల్లి బాలుర హైస్కూల్‌లో 43 సంవత్సరాల క్రితం 10వ తరగతి చదువుకున్న పూర్వపు విద్యార్థులు సందడి చేశారు. పిల్లలకు పెళ్లిళ్లు చేసి, మనవళ్లను ఎత్తుకొని కాలాన్ని కొనసాగిస్తున్న ఈ పూర్వపు విద్యార్థులు ఒకచోట కలవడంతో సందడి వాతావరణం నెలకొంది. అరేయ్ వెదుర్ల . . ఒరేయ్ కొత్త . . అరేయ్ నున్నా హాయ్ ముద్దా అంటూ ఒకరికొకరు పలకరించుకుంటూ కష్ట సుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కడోపుట్టాం, ఇక్కడే చదివాం, కానీ 43 సంవత్సరాల తరువాత కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఒకరికొకరు పరిచయం చేసుకుంటూ సరదాగా గడిపారు. 110 మంది ఉన్న ఆ పూర్వ విద్యార్థులు సమాచారం సక్రమంగా లేకపోవడంతో కొంతమందే కలసి మిగతా వారికోసం, వారి స్థితి గతులకోసం చర్చించారు. మనతోచదువుకొని ధీనస్థితిలో ఉన్న వారికి సహాయం అందజేసేందుకు తీర్మాణం చేశారు. ఈ పూర్వపు విద్యార్థుల కలయికలో మాజీ సర్పంచ్ వెదుర్లపాపారావు, కొత్తా శ్రీను, నున్నా కాశీ విశ్వనాద్, వడ్డమూరి బాబూరావు, నున్నా నర్సింహులు, నాగేశ్వరరావు, చంద్రశేఖర్, ముద్దా నానాజీ, పిట్ల వరలక్ష్మి తదితరులు కలసి ఒకరికొకరు పరిచయం చేసుకుంటూ, సంతోషంగా గడిపారు. ఈ కలయిక ఎంతో ఆనందంగా ఉందని, ఇది మరచిపోలేని రోజని కొత్తా శ్రీను, కాశీ, వెదుర్లపాపారావులు అన్నారు.

## పట్టణ ఎస్.ఐకి ఆకస్మిక బదిలీ

యలమంచిలి, అక్టోబర్ 9, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణ ఎస్.ఐగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆమనరావుకు ఆకస్మిక బదిలీ చేశారు. ఆయన స్థానంలో కె.వెంకటరావుకు బాధ్యతలు అప్పజెప్పారు. బదిలీ అయిన ఆమనరావు ఏఆర్‌కు పంపించినట్టు తెలిసింది.

## వంజంగి మేఘాల కొండపై సాయంత్రం 5.30 దాటితే వాహనాలకు అనుమతులు లేవు : జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్



పాడేరు, అక్టోబర్ 9, ప్రభాతవార్త

వంజంగి మేఘాల కొండ సందర్శనకు సాయంత్రం 5.30 గంటల తర్వాత ఎటువంటి వాహనాలకు అనుమతించమని అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ స్పష్టం చేశారు. ఆదివారం వంజంగి హిల్స్ సందర్శనకు వెళ్లిన టూరిస్ట్ మినీ బస్సు లోయలోకి జారిపోయిన విషయం విధితమే. ఈ నేపధ్యంలో జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్‌తో కలిసి ప్రమాద ప్రాంతాన్ని సందర్శించారు. ప్రమాద పరిస్థితులను అందుకు గల కారణాలపైఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ఇక నుండి సాయంత్రం 5.30 దాటితే ఎటువంటి వాహనాలకు అనుమతించమని ఆయన స్పష్టం చేశారు. వాహనాలపై ఆ సమయంలో నిషేదం అమలులో ఉంటుందని పోలీసుల అనుమతులు తీసుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. డ్రంక్‌అండ్ డ్రైవ్ చేసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రమాదాలు నివారణకు అన్నిరకాల చర్యలు తీసుకుంటామన్నారు.

## 16న పిఎం పాలెం, శ్రీకన్వెన్షన్ హాల్లో ఘనంగా మహిళా ఉత్సవాలు-2022



విశాఖపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

శక్తి ఎంపోవరింగ్ ఉమెన్ అసోసియేషన్ (సేవ) ఆధ్వర్యంలో గజ బాటిల్ ప్రోత్సాహంతో ఈ నెల 16వ తేదీన పిఎం పాలెంలోని క్రికెట్ స్టేడియం ఎదురుగా వున్న శ్రీకన్వెన్షన్ హాల్లో 'మహిళా ఉత్సవాలు-2022'ను ఘనంగా చేపడుతున్నట్టు శక్తి అధ్యక్షురాలు పైడి రజని వెల్లడించారు. ఆదివారం ద్వారకానగర్‌లోని పబ్లిక్ లైబ్రరీలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. 16వ తేదీ ఉదయం పది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జరిగే ఈ ఉత్సవాలకు మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, వీఎంఆర్డీఏ ఛైర్‌పర్సన్ విజయనిర్మల, శ్రీకాకుళం జెడ్పీ ఛైర్‌పర్సన్ విజయసాయిరాజ్‌లు అతిథులుగా పాల్గొంటారని వివరించారు. మహిళా ఉత్సవాల్లో భాగంగా ఓడల్ ప్యాషన్లు, ర్యాంప్ వాక్, ఫుడ్ అండ్ బేవరేజ్, ఫోటో షూట్, థీమ్ సెల్ఫీకార్నర్, సర్‌ప్రైజ్ గేమ్స్ వుంటాయని, వీటికి ప్రత్యేక బహుమతులుంటాయని ఆమె వివరించారు. వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందిస్తున్న మహిళల్లో బెస్ట్ టీచర్, బెస్ట్ ఆర్టిస్ట్, బెస్ట్ సోషల్ వర్కర్, బెస్ట్ డాక్టర్, బెస్ట్ సింగర్, బెస్ట్ డ్యాన్సర్లను ఎంపిక చేసి అతిధుల చేతులమీదుగా సత్కరించనున్నట్టు శక్తి అధ్యక్షురాలు పైడి రజని వివరించారు. మహిళలను ప్రోత్సహించేందుకు వివిధ కార్యక్రమాలతో పాటు కోవిడ్ సమయంలో ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఆహార పదార్థాలతో పాటు, మందులు సరఫరా చేసినట్టు వివరించారు. 16వ తేదీన చేపట్టే భారీ కార్యక్రమానికి నామమాత్రంగా రూ.799 ఎంట్రీ ఫీజు వుంటోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే ఆసక్తి కలిగిన వారు సెల్ నెం. 7981534872, 8121223194లో సంప్రదించాలని ఆమె కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో క్వీన్ ఈవెంట్స్ ఆర్గనైజర్ ఉషారాణి, డాక్టర్ కృతి అపూర్వ, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకి మత్స్యకారుల వినతి



నక్కపల్లి, అక్టోబర్ 9, ప్రభాతవార్త

తమ గ్రామంలో వైఎస్సార్ క్లీనిక్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ ఆదివారం పాయకరావుపేట శాసన సభ్యులు గొల్ల బాబూ రావును మండలంలోని బంగారమ్మపేట గ్రామానికి చెందిన మత్స్యకారులు కలసి వినతిపత్రం అందజేశారు. సర్పంచ్ భర్త గోసల రమణ ఆధ్వర్యంలో జాతీయ మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షుడు కొవిరి వెంకటేష్, కోడ వాసు, కొవిరి మల్లి, గోసల ఆనంద్, బొంది శ్రీను, అప్పలరాజులు కలసి గ్రామానికి సంబంధించిన పలు విషయాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. జిల్లాకలెక్టర్‌తో మాట్లాడి వైఎస్సార్ క్లీనిక్‌కు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

## భారీ వర్షం - నేలకొరిగిన భారీ వృక్షం



యలమంచిలి, అక్టోబర్ 9, ప్రభాతవార్త

గత నాలుగురోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు పలు ప్రాంతాలు వర్షపు నీటితో నిండిపోయాయి. జంపపాలెనికి వెళ్లే రోడ్డుపై ఈ భారీ వర్షాలకు చెట్లు నేలకొరిగాయి. ఆ సమయంలో అటువైపు వాహనదారులు ఎవరూ వెళ్ళకపోవడంతో పెద్దప్రమాదం తప్పింది. నేలకొరిగిన చెట్లును తొలగించాలని పలువురు కోరుతున్నారు.

## భక్తిశ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ

### పల్లెల్లో శాంతియుత ర్యాలీ



నక్కపల్లి, అక్టోబర్ 9, ప్రభాతవార్త

మిలాన్ ఉన్ నబీ వేడుకలను ఆదివారం మండలంలోని ముస్లీం సోదరులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నా3రు. జగత్ ప్రవక్త మహ్మద్ జయంతి వేడుకపై ఈద్ ఏమిలాద్ ఉన్‌నబీని ముస్లీం సోదరులు పల్లెల్లో ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన ముస్లీంలు ప్రత్యేక ప్రార్ధనల అనంతరం శాంతియుత ర్యాలీ నిర్వహించారు. అన్ని గ్రామాల్లో జెండాలను పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## నమ్మకం నాణ్యత ఘనంగా అగర్బత్తి నూతన ప్రోడక్ట్ ఆవిష్కరణ



అల్లిపురం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

ప్రజలు నిత్యం వారి పూజ గదిలో ఉపయోగించే అగరబత్తిపై నమ్మకం, నాణ్యతతో అందుబాటులోకి తీసకువచ్చినట్లు శ్రైన్ సంస్థ కంపెనీ డైరెక్టర్ హరిశంకర్ అన్నారు. ఆదివారం నగరంలోని డాబాగార్డెన్స్ వైజాగ్ జర్నలిస్టుల ఫోరంలో నూతన శ్రైన్ దర్బార్ అగర్బత్తిను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్టమర్లకు 200 శాతం సంతృప్తికరమైన అగరబత్తిని అందించేదికే ఈ ప్రొడక్ట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఇప్పటికే 28 రాష్ట్రాల్లో తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నామని వచ్చే ఆరు నెలల్లో సామాన్య ప్రజలకు అవసరమ్యయ్యే అన్ని రకాల వస్తువలును అతి తక్కువ ధరకే అందుబాటులో తీసుకొచ్చే విధంగా ప్రోడక్ట్‌ను తయారు చేసినట్టు తెలిపారు. ఈ ప్రొడక్ట్‌ను వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు చేతుల మీదుగా ప్రారంభించారు. అగరబత్తి కస్టమర్లకు తగిన రీతిలో త్రి ఇన్‌వన్ ఫ్యాక్‌లను తయారుచేసి వినియోగదాలుకు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ పానకాలరావు, పలువురు డిస్ట్రిబ్యూటర్లు సేల్స్ మాన్లు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా అందుబాటులో తెచ్చిన దర్బార్ బత్తిని ఆవిష్కరించారు.



శ్రీకాకుళం వార్త 25 Glorious years

## అష్టదిగ్బంధంతో మండలం-నలువైపులా నిలిచిన రాకపోకలు

సంతకవిటి, అక్టోబర్ 9 ప్రభాతవార్త



ఉమ్మడి శ్రీకాకుళం,ప్రస్తుత విజయనగరం జిల్లాలకు సరిహద్దు మండలం అయిన సంతకవిటి మండలం అష్ట దిగ్బంధంలో చేరుకుంది. మండలానికి నలువైపులా ఉన్న రహదారులు పూర్తిగా పాడవ్వడమే కాకుండా పొందూరు, సంతకవిటి, మందాకురిటి, పాలఖండ్యాం గ్రామాల మధ్యగల రెల్లిగెడ్డపై ఉన్న కల్వర్టుల పైనుంచి నడుము లోతులో నీటి ప్రవాహం ఉండడంతో పొందూరు, జి.సిగడాం, సంతకవిటి మండలాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. మన్యం జిల్లా పాలకొండ, సంతకవిటి మండలాల మధ్య గల రహదారి పూర్తిగా శిధిలం కావడంతో పాత డివిజన్ కేంద్రం అయిన పాలకొండ నుంచి రాకపోకలు నిలిచిపోయాయి. రాజాం-సంతకవిటి గ్రామాల మధ్య రహదారి కొట్టుకుపోవడంతో ఇలా మండలాన్ని కలిపే అన్ని రహదారులు జలవలయంలో చిక్కుకుపోవడంతో పాడైన రహదారులతో మండలం అష్టదిగ్బంధంలో చిక్కుకుంది.

## విశాఖపట్నంలో దేశవ్యాప్త నెక్స్ట్ లెవెల్ టాలెంట్ హంట్

అరసవిల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త

ట్రినిటీ గేమింగ్ ఇండియా, ఫేస్‌బుక్ గేమింగ్ భాగస్వామ్యంతో నెక్స్ట్ లెవెల్ టాలెంట్ హంట్ గేమర్ ఆన్‌బోర్డింగ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించినట్లు ట్రినిటీ గేమింగ్ ఇండియా సహ వ్యవస్థాపకుడు అభిషేక్ అగర్వాల్ తెలిపారు. పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని వివిధ నగరాల్లోని మంచి రెస్పాన్స్ వచ్చిందన్నారు. 12వ దశ కార్యక్రమం అక్టోబర్ 10వ తేదీన విశాఖపట్నంలోని గీంలో జరగనుందన్నారు. ఈ కార్యక్రమం కళాశాల స్థాయిలో గేమింగ్ ఔత్సాహికులు భవిష్యత్ ఆదాయా మార్గాలు, కెరీర్ అవకాశాలతో ప్రొఫెషనల్ గేమర్‌లుగా మారడానికి వీలు కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈ నెక్స్ట్ లెవెల్ ప్రోగ్రామ్ సెప్టెంబర్ 5న ప్రారంభమైందని, డిసెంబర్ 2వ తేదీ వరకు వచ్చే మూడు నెలల్లో 23 నగరాల్లో కొనసాగుతుందని తెలిపారు.

## అన్నదానం మహాదానం

### -జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ

శ్రీకాకుళం, అక్టోబర్ 9 ప్రభాతవార్త



అన్ని దానాల్లో అన్నదానం మహాదానంతో సమానమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. కుశాలపురంలో ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు అధినేత సూర శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి విగ్రహ నిమజ్జనోత్సవం సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో మెలగాలని తద్వారా మానసిక ప్రశాంతత కలుగు తుందని తెలిపారు. ఆధ్యాత్మిక చింతన ద్వారా క్రమశిక్షణతో కూడిన జీవన ప్రయాణం అలవడుతుందన్నారు. ఈ సందర్భంగా నిత్యం సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న సూర శ్రీనివా సరావు, సరితారాణి దంపతులను అభినందించారు. అనంతరం సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఏడాది నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంద న్నారు. అందులో భాగంగా ఈ ఏడాది కూడా అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించి తొమ్మిది రోజుల పాటు కుంకుమ పూజలు నిర్వహించామని, అలాగే నిమజ్జనోత్సవాన్ని కూడా వైభవంగా చేశామని తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు,భక్తులు, గ్రామస్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## గేమింగ్ సామర్థ్యాన్ని పెంచుకోవడానికి సోనీ కొత్త ఇన్‌జోన్ హెడ్‌సెట్

బలగ, అక్టోబర్ 9 ప్రభాతవార్త

పర్ఫామెన్స్ ఇంకా గేమింగ్ సామర్థ్యాన్ని పెంచుకోవడానికి సోనీ ఇండియా కొత్త ఇన్‌జోన్ హెడ్‌సెట్‌లను ప్రకటించింది. పీసీ గేమర్‌ల కోసం సెన్సెస్‌కు పదును పెట్టి గేమింగ్ సామర్థ్యాన్ని పెంచే కొత్త గేమింగ్ గేర్ బ్రాండ్ ఇన్‌జోన్ హెడ్‌సెట్‌ల లైనప్‌లో రెండు కొత్త వైర్‌లెస్ హెడ్‌సెట్లు ఉంటాయి. 32 గంటల బ్యాటరీ లైఫ్‌తో ఇన్‌జోన్ హెచ్9 అలాగే 40 గంటల బ్యాటరీ లైఫ్‌తో ఇన్‌జోన్ హెచ్ 7 ఉంటాయి. వాటి వెంటన ఇన్‌జోన్ హెచ్3 ఒక వైర్డ్ హెడ్‌సెట్ ఉంటుంది. సోనీ తీసుకు వచ్చిన మూడు మోడళ్లను మ్యూట్ ఫంక్షన్‌తో కూడిన ఫ్లెక్సిబుల్ ఫ్లిప్ అప్ బూమ్ మైక్రోఫోన్ నాయిస్ క్యాన్సిలింగ్, ఇంకా యాంబియంట్ సౌండ్ మోడ్‌లు, మెరుగైన గేమ్‌ప్లే కోసం ఇంటర్ ఆపరేబిలిటీ, 360 స్పేషియల్ సౌండ్ సెవెన్ పాయింట్ వన్ సిహెచ్ సరౌండ్ సౌండ్‌తో ఉండి స్క్వాడ్ సభ్యులతో గేమ్ లో సునాయాసంగా కమ్యూనికేట్ చేయడానికి అలాగే ఆప్టిమైజ్డ్ అకౌస్టిక్స్ పొందడానికి యూజర్‌లను వీలు కల్పిస్తుంది.

## ఘనంగా మిలాదున్‌నబీ జన్మదిన వేడుకలు

రేగిడి, అక్టోబర్ 9 ప్రభాతవార్త



గార మండలం కళింగపట్నం మదీనాబాబా దర్గా సమీపంలో గల చిరాక్ బత్తి మసీదులో మీలాదున్‌నబీ ప్రవక్త 1400వ సంవత్సరం జన్మదిన వేడుకలు మసీద్ జమాత్ కమిటీ ఆధ్వర్యంలో హిమామ్ మహమ్మద్ దానీష్ రాజా సమక్షంలో మదీనాబాబా దర్గా వంశపారపర్యులు సయ్యద్ నవాబ్, సయ్యద్ హుస్సేన్, సయ్యద్ వాహబ్ తదితరుల పర్యవేక్షణలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు శ్రీకాకుళం జామీద్ మసీద్ హిమామ్ ముక్తిసాబ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా మహమ్మద్ ప్రవక్త మీలాదున్‌నబీ జెండాలతో, బ్యానర్లతో చిరాక్‌బత్తి మసీదు నుంచి కళింగపట్నం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మసీదులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ముక్తిసబ్ మాట్లాడుతూ మిలాదున్ నబీ ప్రవక్త జీవితం మానవాళికి ప్రేమ, సోదరి భావం, ధర్మంపై స్ఫూర్తి కలిగిస్తుందని అన్నారు. కళింగపట్నం చిరాక్‌బత్తి మసీద్ గురూజీ దానీష్ రాజా మాట్లాడుతూ తోటి వారికి విశ్వాసం, నమ్మకం, సంరక్షణ, కరుణతో సేవ చేసినప్పుడే ప్రవక్త లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. పలువురు ముస్లిం సోదర, సోదరీమణులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి మధ్య శాంతి, సౌర్థాలను తీసుకు రవావాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. అరసవిల్లి, శ్రీకాకుళం, గార, కళింగపట్నం, తదితర గ్రామాల నుంచి పలువురు హిందూ సోదరులు మదీనాబాబాను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం నుంచి వచ్చిన బి.రమణమూర్తి,పిసంతోష్‌కుమార్, అరుణకుమారి, ప్రసన్నకుమారి తదితరులు మాట్లాడుతూ కళింగపట్నం మదీనాబాబా దర్శనంకు హిందువులు, క్రైస్తవులు, ముస్లిలు అని తేడా లేకుండా ప్రతి ఒక్కరూమదీనా బాబాను దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని గత పది సంవత్సరాలుగా మేము దర్శనంకు వస్తూ ఉంటామని చాలా నమ్మకమైనటువంటి మందిరం మదీనాబాబా మందిరం అని, ముఖ్యంగా పిల్లలకు పీడలు పడిన ఇక్కడికి వచ్చి దర్శనం చేసుకుంటే మటుమాయం అవుతుందని, మనసు నిర్మలంగా ఉంటుందని, ఈ విధంగా దర్శనానికి వస్తూ ఉంటామని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక్కడి రక్షలు కట్టుకుంటే దుష్టశక్తులు దరి చేరవని పిల్లలకు ఆరోగ్య రీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నా తొలగిపోతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ రహీం, వజీర్, ముస్తాఫా, అజీజ్, ఇమ్రాన్, హబీబ్, అజీమ్, తదితర ముస్లిం సోదరులు సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర బిసి సాధికార సమితి సభ్యునిగా రామారావు

కోటబొమ్మాళి, అక్టోబర్ 9 ప్రభాతవార్త



మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన నౌపడ రామారావు (రజక) తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి సాధికార సమితి సభ్యునిగా నియమింపబడ్డారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఉత్తర్వులు విడుదల చేశారు. నాపై ఉన్న నమ్మకంతో ఈ పదవిలో నియమించినందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుకు, రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడుకు, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు రామారావు కృతజ్ఞతలు తెలిపారు. ఈయనకు ఈ పదవి వచ్చినందుకు గ్రామానికి చెందిన శిమ్మ సింహాచలం, దుబ్బ శివాజీనాయుడు, కోరాడ సుబ్రహ్మణ్యంఅభినందనలు తెలిపారు.

## పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

కోటబొమ్మాళి, అక్టోబర్ 9 ప్రభాతవార్త



కార్మికులు మరియు కష్ట జీవులకు నిరంతరం సేవలందిస్తూ వారిని చైతన్యపరుస్తూ సమస్యలపై పోరాటం చేయడం ద్వారానే కార్మిక ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని సిఐటియు సీనియర్ నాయకులు, న్యాయవాది బవిరి కృష్ణమూర్తి అన్నారు. కార్మికుల్లో ఇతర కష్టజీవులను మమేకమై పోరుబాటలో నడవాలని ఆయన అన్నారు. ఆదివారం మేజర్ పంచాయతీ కోటబొమ్మాళిలో సిఐటియు ప్రజాసంఘాల కార్యాలయాన్ని ప్రారంభించారు. డి.సుధా అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆయన మాట్లాడుతూ పేదలకు ఉద్ధరిస్తామని ఎన్నికల్లో ఓట్లు అడుగుతూ అధికారం చేపట్టిన తర్వాత కష్ట జీవులపై మరిన్ని భారాలు వేస్తున్నారని ధనవంతులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని ఆయన అన్నారు. రైస్‌మిల్లులు, గ్రనైట్ కంపెనీలు, ఇతర సంస్థల్లో పని చేస్తున్న కార్మికులకు పిఎఫ్ వంటి సంక్షేమ కార్యక్రమాలు ఏమీ లేవని కార్మికుల రికార్డులు కూడా నిర్వహించడం లేదని జిల్లా సిఐటియు ఉపాధ్యక్షుడు నంబూరి షన్ముఖరావు అన్నారు. సిఐటియు నాయకులు హనుమంతు ఈశ్వరరావు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు సామ సంజీవరావు, సిఐటియు నాయకులు గొండు నీలయ్య, గురువులు తదితరులు ఉన్నారు.

## మూడు రాజధానులతో రాష్ట్రాభివృద్ధి

కంచిలి, అక్టోబర్ 9 ప్రభాతవార్త



మూడు రాజధానులతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని కెజెహెచ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉలాల కోదండరాం అన్నారు. ఆదివారం కంచిలి మండలంలో ఆయన వైఎస్సార్ సీనియర్ పార్టీ నాయకులతో కలిసారు. ఇప్పిలి కృష్ణారావు, కొత్తకోట చంద్రశేఖరం ఇంటి వద్ద వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గొప్ప ఆలోచనతో ఆంధ్ర రాష్ట్రంలో దూసుకుపోతున్నారని అన్నారు. ఒకే ప్రాంతం అభివృద్ధి చెందకుండా అన్ని ప్రాంతాలకు సమన్యాయంతో మూడు రాజధానులు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనకు అందరూ స్వాగతించాలని చెప్పారు. పిట్ట కొంచెం, కూత ఘనమైనట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి భారతదేశంలోనే ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రుల కన్నా ఆలోచనపరమైన పరిపాలన సాగిస్తూ అన్ని రాష్ట్రాలు ఆంధ్ర రాష్ట్రం వైపు చూస్తున్నట్లు పరిపాలన సాగిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా కోదండరాం అందరికి సమన్వయపరుస్తూ సమావేశాలు ఏర్పాటు చేస్తుండడంతో ఉలాల కోదండరాంపైన అందరికీ అభిమానం పెరుగుతోంది. ఈ కార్యక్రమంలో సాహుకారి చిరంజీవులు, కోరాడ దుర్యోధన, నారాయణరావు, గోవిందరావు, సోమశేఖర్ పాల్గొన్నారు.

## నాబార్డు సహకారంతో గ్రామీణ మహిళలకు జూట్ ఉత్పత్తులపై శిక్షణ

కొత్తూరు, అక్టోబర్ 9 ప్రభాతవార్త



మండలంలోని మెట్టూరు బిట్3 ఓ ప్రైవేటు కళ్యాణ మండపంలో ఆదివారం చిన్నయ్య ఆదివాసీ వికాస కేంద్రం (సిఎవిఎస్) ఆధ్వర్యంలో నాబార్డు వారి సహకారంతో గ్రామీణ ప్రాంత మహిళలకు జూట్ బ్యాగ్స్, హ్యాండీ క్రాఫ్ట్స్‌పై శిక్షణ కార్యక్రమాన్ని నాబార్డు ఎజిఎం వరప్రసాద్‌కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధి పడాల భూదేవి స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్ఇడిపి కార్యక్రమం ద్వారా 45 రోజులు పాటు 90 మంది గ్రామీణ ప్రాంత మహిళలకు మూడు బ్యాచ్‌లుగా విడదీసి శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వం ఇటీవల పాలిథిన్ కవర్లను నిషేదించడంతో పర్యావరణ హితమైన జూట్ సంచులను మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండడంతో కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. అలాగే కార్యక్రమ ముఖ్య అతిథి నాబార్డు ఎజిఎం వరప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ శిక్షణ ముఖ్య ఉద్దేశ్యాన్ని వివరించారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంత మహిళల జీవనోపాదులు పెంపొందించుటకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అలాగే శిక్షణ అనంతరం తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాన్ని రైతు ఉత్పత్తి సంఘం ద్వారా చేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో ఈ జ్యూట్ ఉత్పత్తులు తయారు చేసే 300 మంది మహిళలతో ప్రత్యేకంగా ఒక జ్యూట్ ఎఫ్‌పిఓ తయారు చేయడం జరుగుతుందన్నారు. బిట్ 3 సర్పంచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మా పంచాయతీలో కార్యక్రమం ప్రారంభించడం అభినందనీయమని అలాగే ఇరపాడు పంచాయతీ పరిధిలో సంత ఏర్పాటుకు నాబార్డ్ వారు సహకరించాలని మంచినీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా డీసీసీబి బ్రాంచ్ మేనేజర్ డి.ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ శిక్షణ అనంతరం యూనిట్ ఏర్పాటు చేసుకోవడానికి మహిళలు గ్రూప్‌లుగా ఏర్పాటు చేసుకుంటే వారికి అతి తక్కువ వడ్డీకే రుణాలు మంజూరు చేస్తామని చెప్పారు. శిక్షణా కార్యక్రమానికి నేషనల్ జ్యూట్ బోర్డు ట్రైనర్ గార తవుడు, రిసోర్సు పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. కార్యక్రమంలో ఇరపాడు ఉపసర్పంచ్ వి.మురళి, ఎంపిటిసి శ్రావణి, గౌరినాయుడు, ఎఫ్‌పిఓ సీఈఓలు తులసి, సుజాత, నరేంద్ర రాంబాబులతో పాటు గ్రామపెద్దలు మహిళ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మిలాద్‌ఉన్ నబి వేడుకలు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 9 ప్రభాతవార్త



మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా మిలాద్ ఉన్‌నబి వేడుకలు ఘనంగా నిర్వహించారు. లాలాపేట జామియా మసీదు నుంచి ముస్లిం సోదరులంతా ఐకమత్యంగా ప్రార్ధనలు నిర్వహించి ర్యాలీ నిర్వహించారు. మహమ్మదీయ మత ప్రవక్త మహమ్మద్ సల్లాలుల్లా ఆల్‌హి చల్లం పుట్టినదినంను మతస్తులందరూ జరుపుకుంటారని ముత్‌వల్లి మహమ్మద్ అహమ్మద్ ఆలీ చెప్పారు. జామియా మసీదు నుంచి గొప్పతనాన్ని కీర్తిస్తూ అల్లా గీతాలను ఆలపిస్తూ ర్యాలీ సాగింది. ఈ ర్యాలీలో పెద్దఎత్తున ముస్లీం మతస్తులు పాల్గొన్నారు.

## నవంబర్‌లో మిస్టర్ ఆంధ్రా బాడీ బిల్డింగ్ చాంపియన్ షిప్ పోటీలు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 9 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ఇచ్ఛాపురం బాడీ బిల్డింగ్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నవంబర్ 27న మిస్టర్ ఆంధ్రా బాడీ బిల్డింగ్ చాంపియన్ షిప్‌పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రాయల్ సాఖ్వడ్ ఆధ్వర్యంలో ఈ పోటీలు 55 కిలోల నుంచి 85 కిలోల వరకు 11 గ్రూపుల్లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఓవరాల్ చాంపియన్ షిప్‌కు 20వేలు, ఉత్తమ మజిల్‌కు రూ.10వేలు, ఉత్తమ ప్రదర్శనకు రూ. 10వేలుతో పాటు ఐదు బహుమతులు ట్రోపి మరియు మెడల్ సర్టిఫికేట్ ఇస్తున్నట్లు చెప్పారు. ఎంట్రీ ఫీజు 200 రూపాయలుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ మేరకు పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో నంది గాం కోటేశ్వరరావు, ఎం.రాంబాబు, ఉలాసి శ్యాం, శ్రీకాంత్‌రెడ్డి, రాజ్‌కుమార్, చందు, పాల్గొన్నారు.

## జలజీవన్ మిషన్ కొళాయి పనులకు శంకుస్థాపన

కవిట, అక్టోబర్ 9 ప్రభాతవార్త



కవిటి మండలం బి.గొనవపుట్టుగ పంచాయతీలో జలజీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఇంటింటికి కొళాయి ద్వారా మంచినీటి సరఫరా కోసం 25లక్షల రూపాయలతో చేపడుతున్న పనులకు సర్పంచ్ బద్రి ప్రకాష్ భూమిపూజ చేశారు. ఎన్ఐఎ సంస్థ యాజమాన్యంతో ఈ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పిరియా కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించాలి

ఆమదాలవలస, అక్టోబర్ 9 ప్రభాతవార్త



ఆమదాలవలస నియోజకవర్గ పరిధిలో మున్సిపాలిటీతో పాటు నాలుగు మండలాల్లో ప్రతి గ్రామంలోనూ అభి వృద్ధి జాడలు పూర్తిస్థాయిలో కనిపించేలా అధికారులు పని చేయాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం కోరారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో విద్యుత్, గృహనిర్మాణం, గ్రామీణ నీటి సరఫరా విభాగం, రెవెన్యూ, వ్యవసాయ శాఖలతోపాటుపలు శాఖలకు సంబంధించి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గృహనిర్మాణ శాఖపై జరిగిన సమీక్షలో జగనన్న ఇండ్ల నిర్మాణంలో భాగంగా నాలుగు మండలాల్లో పలు గ్రామాల్లో చేపట్టిన నిర్మాణాలు నత్తనడకన సాగడం సరి కాదని అన్నారు. వాటి నిర్మాణాలు వేగవంతం చేసి లబ్ధిదారులకు అందించేలా చొరవ చూపాలని ఆదేశించారు. వ్యవసాయశాఖ అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో రైతులకు సేవలు దృష్ట్యా పలు సూచనలు చేశారు. వరిసాగు చేసే రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. వరి పంట సాగు పొట్ట దశకు వచ్చిన సమయంలో ఎటువంటి చీడపీడలు వాలకుండా రైతులను అప్రమత్తం చేస్తూ చైతన్యవంతులు చేయాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో రెండు వార్డుల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యలను సత్వరం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిసుధాకర్, ఎమ్మార్వో పద్మావతి, హౌసింగ్ అధికారులు, ఎలక్ట్రికల్ అధికారులు, అగ్రికల్చర్ అధికారులు, తిట్కో అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన పార్టీ నాసేన కోసం నావంతు

ఆమదాలవలస, అక్టోబర్ 9 ప్రభాతవార్త



జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కార్యక్రమంలో భాగంగా ఆమదాలవలస నియోజకవర్గ ఇన్‌చార్జ్ రామ్మోహన్‌రావు నియోజకవర్గంలోని బూర్జ మండలంలో ఆదివారం కార్యకర్తలతో కలిసి స్థానికంగా ఉన్న అన్ని షాపుల్లో సందర్శించి జనసేన పార్టీ అవలంభిస్తున్న క్రౌడ్ ఫండింగ్ యొక్క ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, అప్పలరాజు, మధు, పోలినాయుడు, బాలు, జడ్డు రాంబాబు, లక్ష్మణరావు, నాగరాజు, సాయి, శివ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలు ప్రజలకు తెల్పండి

వంగర, అక్టోబర్ 9 ప్రభాతవార్త



రాష్ట్ర బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజును వైజాగ్‌లో ఆదివారం విజయనగరం జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి ఉత్తరావిల్లి మోహనరావు, డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షులు టి.వి.సుధా మోహన్‌లు కలిశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి అనేక రకాల నిధులు ఇస్తుందని ఆ నిధులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తాను ఇచ్చినట్లు ప్రచారం సాగిస్తున్నారని వాటి పట్ల తిప్పి కొట్టాలని, వీటి పట్ల ప్రతి ఒక్కరికి తెలిసేలా ప్రచారం చేయాలని తెలిపారు. అనంతరం బిజెపి పార్టీ పరిస్థితిపై పలు సూచనలు సలహాలు ఇచ్చారన్నారు.

## నేడు గడప గడపకు ప్రభుత్వం

సీతంపేట, ప్రభాతవార్త అక్టోబర్ 9

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గడప గడపకు కార్యక్రమం సోమవారం కుడ్డపల్లి సచివాలయం పరిధిలో జరగనున్నట్లు ఎంపిడివో గీతాంజలి తెలిపారు.ఆదివారం దీనికి సంబంధించి వివరాలను వెల్లడించారు.ఈ కార్యక్రమాన్ని పాలకొండ ఎమ్మెల్యే వి కళావతి ప్రారంభిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో కుడ్డపల్లి సచివాలయ సిబ్బంది పూర్తి సమాచారంతో పాల్గొనాలన్నారు.

## టిడిఎలో వాల్మీకి జయంతి వేడుకలు

సీతంపేట,ప్రభాతవార్త అక్టోబర్ 9ః



వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఐటిడిఎ కార్యాలయంలోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ఏపీవో రోస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యు సూపరిండెంట్ దేశ్,సీడీపీవో రంగలక్ష్మి,ఐటిడిఎ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సతీమణిని పరామర్శించిన ప్రముఖ పారిశ్రామికవేత్త

కొత్తూరు, అక్టోబర్ 9 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం పరిధిలో గల కొత్తూరు మండలం పారాపురం గ్రామానికి చెందిన పాతపట్నం మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ తోట తులసీదాస్‌నాయుడు సతీమణి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు తోట నందకుమార్, మండల వైకాపా నేత తోట కిరణ్‌కుమార్‌ల మాతృమూర్తి తోట స్వర్ణమ్మ ఇటీవల అనారోగ్యం బారిన పడిన సంగతి అందరికీ తెల్సిన విషయమే. ఈ మేరకు శనివారం పాతపట్నం మండలం సరాళి గ్రామానికి చెందిన ప్రముక పారిశ్రామికవేత్త, విద్యావేత, రానున్న ఎన్నికల్లో నేను సైతం అంటున్న సిరిపురం తేజేశ్వరరావు తోట స్వర్ణమ్మను ఆమె నివాసానికి వెళ్లి కలిసి ఆమె ఆరోగ్య పరిస్థితులు గురించి ఆమె కుమారులైన తోట నందకుమార్, కిరణ్‌కుమార్‌లను అడిగి తెలుసుకున్నారు. ఇదిలా ఉండగా విషయాన్ని తెలుసుకున్న ప్రభాతవార్త ప్రతినిధి సిరిపురం తేజేశ్వరరావును సంప్రదించి అడుగగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే తోట తులసీదాస్‌నాయుడు కుమారులు జిల్లా గ్రంథాలయ మాజీ అధ్యక్షులు తోట నందకుమార్ తల్లి స్వర్ణమ్మ ఆరోగ్యం పరిస్థితులను అడిగి తెలుసుకోవడానికి వచ్చినట్లు సిరిపురం తెలిపారు. అదే విధంగా తోట నందకుమార్‌తో తనకు మొదటి నుంచి మంచి సాన్నిత్యం ఉందని అలాగే మంచి మిత్రులమని మరో ప్రశ్నకు సమాధానమిచ్చారు. ఇటీవల ఘనంగా ప్రారంభించిన ఇంటింటికి సిరిపురం కార్యక్రమం గురించి ప్రభాతవార్త ప్రతినిధి ప్రస్తావించగా కార్యక్రమంలో భాగంగా వెళుతున్న అన్ని గ్రామాల్లో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో బరిలో నిలిచే సిరిపురం గెలిస్తే పాతపట్నం నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి బాట పట్టిస్తానన్న విషయాన్ని ప్రజల ముందు ఉంచుతున్నానన్నారు. స్థానికుడుగా మీలో ఒకడిగా ఒక్క అవకాశం ఇవ్వాలని అభ్యర్థిస్తున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. ఎన్నికల సమయానికి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని ప్రతి కుటుంబాన్ని కలిసి రాజకీయాల్లో తన రాకకు గల కారణాలను తెలియజేయడమే ధ్యేయంగా ఇంటింటికి సిరిపురం కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ప్రభాతవార్తకు తెలిపారు. ఇటీవల అన్ని రాజకీయ పార్టీలు రానున్న ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి కోసం అలాగే ప్రజల అభిప్రాయం సేకరణ మరియు నాడిని తెలుసుకోవడానికి పలు సర్వే సంస్థలు జల్లెడ పడుతున్నట్లు ఆయన తెలిపారు. సర్వే సంస్థలు జరుపుతున్న సర్వేల్లో తన పేరును కూడా అన్నివర్గాల వారు సర్వే సంస్థల ముందు ఉంచాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఇందులో భాగంగానే నియోజకవర్గంలో గల పలువురు నాయకులను, సర్పంచ్‌లను కలిసి తన రాకకు గల కారణాలను వివరిస్తున్నట్లు ప్రభాతవార్తకు ఆయన తెలిపారు.

## గ్రామాల్లో కానరాని పారిశుద్ధ్యం

సంతబొమ్మాళి, అక్టోబర్ 9 ప్రభాతవార్త



మండలంలో జగన్నాధపురం ప్రభుత్వ మద్యం షాపు సింగల్ యూజ్ గ్లాసులు, వాటర్ ప్యాకెట్లు, ప్లాస్టిక్ వ్యర్థాలు చెత్తకుప్పలుగా మారిన పరిస్థితి ఇది. జగనన్న స్వచ్ఛ సంకల్పం పేరుతో హడావుడి చేసిన అధికారులు ఆపై మాకెందుకని వదిలేసారేమో తెలియదు గాని మండలంలో చాలాచోట్ల పారిశుద్ధ్యం అధ్వాన్నంగా మారుతుంది. నౌపడ, సంతబొమ్మాళి, దండుగోపాలపురం, బోరుభద్ర తదితర గ్రామాల్లో ఏ మూల చూసినా ఇదే పరిస్థితి కనిపిస్తుంది. ఇందుకు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు అతీతం కాదు. చాలా చోట్ల పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాల్లో చెత్తతో పాటు మద్యం సీసాలు పడి ఉండడం గమనార్హం. అపరిశుభ్యమే జగనన్న స్వచ్ఛ సంకల్పం అంటూ ఊరు వాడ తిరుగుతున్నారు. చెత్త సేకరించిన గ్రామాల్లో రోడ్ల పక్కనే పారబోస్తున్నారు. దీంతో ప్రతి గ్రామంలో చెత్త సంపద కేంద్రాలు అలంకారప్రాయంగా ఉన్నాయి. ఎక్కడికక్కడే చెత్త పెరిగిపోవడంతో గ్రామాల్లో దోమలు పెరుగుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## భారీ వర్షాలు కారణంగా పాఠశాలల్లో జాగ్రత్తలు తీసుకోవాలి

వంగర, అక్టోబర్ 9 ప్రభాతవార్త



మండలంలోని అన్ని పాఠశాలల్లో అన్ని యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులు అందరూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలు కారణంగా పాఠశాలల్లో పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు ఎంఇఓ వై.దుర్గారావు ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. పాఠశాల ప్రాంగణంలో తరగతి గదుల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని, వర్షాల వలన పాములు, ఇతర కీటకాలు తరగతి గదుల్లో దూరే అవకాశముంది కావున అన్ని తరగతి గదులు తెరిచి పూర్తిగా పరిశీలించిన తర్వాతే విద్యార్థులను లోపలికి పంపవలెనని అలాగే ముఖ్యంగా శిధిలమైన తరగతి గదుల్లో తరగతులు నిర్వహించరాదు. ఆ తరగతి గదులు ముందు డేంజర్ సింబల్ ఉంచి విద్యార్థులు అటువైపు వెళ్లకుండా నిరోధించవలెను. తరగతి గదులుపైన నిల్వ ఉన్న నీటిని చెత్తను తొలగించి నీరు నిల్వ లేకుండా చూడాలి. త్రాగునీటితో వర్షపునీరు కలవకుండా చూడాలి. వర్షపునీరు నిల్వ ఉన్నందున దోమల లేకుండా దోమల మందును స్ప్రే చేయాలి. అవసరమైతే పాఠశాలల్లో ఎఎన్ఎంల నుంచి ఫస్ట్ ఎయిడ్ కిట్ ఏర్పాటు చేసుకోవాలి. పాఠశాల ప్రాంగణంలో విద్యుత్ తీగలు తెగి పడి ఉంటే వెంటనే విద్యుత్ సిబ్బందికి తెలియజేసి తొలగించాలి. అంత వరకు విద్యార్థులు అటువైపు వెళ్లకుండా చూడాలి. హాస్టల్ విద్యార్థులు విద్యుత్ తీగల దగ్గరలో బట్టలు ఆరబెట్టకుండా చూడాలి. పాఠశాలల ప్రాంగణంలో నీటితో నిండిన గుంతలలో నీటిని తొలగించి వాటిని మట్టితో పూడ్చి పెట్టాలి. విద్యార్థులను గుంతలు, వాగులు నదులు పాడు పడిన బావులు వైపు వెళ్లకుండా చూడాలి. పాఠశాలల్లో విద్యార్థులకు వర్షాల కారణంగా తీసుకోవల్సిన జాగ్రత్తలు గురించి వివరించాలి. విద్యార్థులు ఒంటరిగా కాకుండా గ్రూపులుగా ఏర్పాటు చేసి ఎక్కడికి ఒంటరిగా వెళ్లకుండా చూడాలి. పాఠశాల ప్రారంభం, ఇంట్రవెల్ అయిన తర్వాత, పాఠవాల ముగిసిన తర్వాత విద్యార్థుల హాజరు తీసుకుని అందరూ విద్యార్థులు హాజరయ్యారో లేదో నిర్ధారించుకోవాలి. పాఠశాలల పరిధిలో నదులు, చెరువులు వాగులు, వంకలు ఉన్న చోట విద్యార్థులు అటువైపు వెళ్లకుండా నిరోధించాలి. మధ్యాహ్న భోజనం పాఠశాలలో పరిశుభ్ర ప్రదేశంలో వంట చేసి విద్యార్థులు తినే సమయానికి వేడిగా ఉన్న ఆహారం అందించాలి. విద్యార్థులు తడి లేని పరిశుభ్రంగా ఉన్న ప్రదేశంలో తినే విధంగా చూడాలి. ప్రతి విద్యార్థికి వేడి నీరు అందించాలని ఆదేశించారు. వర్షాల కారణంగా పాఠశాల లోపలికి వెళ్లడానికి వీలు లేని పరిస్థితులు ఉన్న చోట నాకు తెలియజేసి తదుపరి ఆదేశాలు పొందవలెనని ఎంఇఓ వై.దుర్గారావు తెలిపారు.

## అర్హుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

సీతంపేట,ప్రభాతవార్త అక్టోబర్ 9



పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఓటర్ల నమోదుకు అర్హులైన వారి నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఓటర్ల నమోదు అధికారి,తహశీల్దార్ నర్సింహమూర్తి తెలిపారు.ఆదివారం స్థానిక విలేఖరులతో ఆయన మాట్లాడారు.ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఓటర్ల నమోదు ప్రక్రియకు సంబంధించి జిల్లా యంత్రాంగం సన్నాహాలు చేస్తుందన్నారు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం పట్టభద్రుల నియోజకవర్గానికి మండల ప్రజాపరిషత్,తహశీల్దార్ కార్యాలయాల్లో ఓటర్ల నమోదు సహాయ కేంద్రాలు ఉన్నాయన్నారు.దీనికి గాను 2022అక్టోబర్ 30వ తేది నాటికి డిగ్రీ చదివిన వారు ఓటు హక్కు పొందడానికి అర్హులని చెప్పారు.అర్హులు ఓటరు నమోదు దరఖాస్తుతో పాటు డిగ్రీ ధృవపత్రం,ఓటరు గుర్తింపు కార్డు,ఆధార్‌కార్డుల జిరాక్స్‌ల పై గెజిటెడ్ అధికారి సంతకంతో పాటు కలర్‌ఫోటోతో సహా అందజేయాలన్నారు.ఈ నెల 1వ తేది నుండి నవంబర్ 7వ తేది వరకు ఓటర్ల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని చెప్పారు.నవంబర్ 23న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేస్తారని తెలిపారు.డిసెంబర్ 9వ తేది వరకు అభ్యంతరాలు స్వీకరిస్తామన్నారు.అదే నెల 30న తుది ఓటరు జాబితా విడుదల చేస్తామని చెప్పారు.

## టేకువనంలో ఏనుగులు

సీతంపేట,ప్రభాతవార్త అక్టోబర్ 9

చిన్నబగ్గ బీట్ పరిధిలో ఉన్న టేకువనంలో ఏనుగులు తిష్టవేసాయి.గడచిన రెండు రోజులుగా టేకువనంలో సంచరిస్తున్న ఏనుగుల వలన సమీపంలో ఉన్న గ్రామాల గిరిజనులు భయాందోళన చెందుతున్నారు.ఎప్పుడు తమ గ్రామాల వైపు వస్తాయోనని కంటిమీద కునుకులేకుండా గడుపుతున్నట్లు బీరపాడు,మోహనకాలనీ గ్రామాలకు చెందిన గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏనుగులను ఈ ప్రాంతం నుండి తరలించాలని వారు కోరుతున్నారు.-

ప్రభాత వార్త రిపోర్టర్లు కావలెను

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

— 35 ఏళ్ల లోపు వయస్సు — స్థానికంగా నివాసం ఇంటర్ లేదా— డిగ్రీ

రిపోర్టర్లు కావలెను

శ్రీకాకుళం (స్టాఫ్ రిపోర్టర్), ఎచ్చెర్ల, లావేరు, గార, పోలాకి, జి.సిగడాం, బామిని, నందిగాం, వజ్రపుకొత్తూరు బూర్జ ,,సోంపేట, పోర్టరు మందస, రిపోర్టర్లు కావలెను. సంప్రదించవల్సిన ఫోన్ నెంబర్లు 9848306312, 9848997281

# ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు



కురుపాం, అక్టోబర్ 9 ప్రభాతవార్త

మన్యం జిల్లా కురుపాంలో ఘనంగా మహ్మద్ ప్రవక్త పుట్టినరోజు వేడుకలు ఆదివారం జరిపారు. అల్లా పుట్టిన రోజు సందర్భంగా సివన్నపేట నుంచి కురుపాం పురవీధులలో ఊరేగింపుగా మళ్లీ మసీదు వరకు ముస్లిం సోదరులు వెళ్ళారు. ముస్లిం గురువు ఎం.డి సర్థార్ అలం ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.

# ఎడతెరపి లేని వర్షాలు - ఆందోళనలో రైతులు



పాచిపెంట, అక్టోబర్ 9 ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లాలో గత పది రోజులుగా తుఫాన్ కారణంగా ఎడతెరపి లేని వర్షాలతో మండలంలో పత్తి మొక్కజొన్న పంటల తడిచి ముద్దవ్వడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో కోటికిపెంట పంచాయతీ పరిధిలో గల రైతులు వేసిన పత్తి మొక్కజొన్న పంటలు రైతులు వర్షాలకు కళావికలం చెందుతున్నాయి. మండలంలో కోటికి పెంట పంచాయతీ సర్పంచ్ ఎజ్రాడ అప్పలనాయుడు ఆదివారం కోటికిపెంట పరిధిలో గల పత్తి మొక్కజొన్న వరి పంటలను పరిశీలించారు. చేతికి అందాల్సిన పంటలు పూర్తిగా నేలా పాలవ్వడంతో లబోదిబోమంటున్న రైతులను పరామర్శించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ నష్టపోయిన పంటల వివరాలను డిప్యూటీ సిఎం దృష్టికి తీసుకెళ్ళి రైతులను ఆదుకునే విధంగా కృషి చేస్తానని రైతులకు భరోసా ఇచ్చారు. ప్రకృతి వైపరీత్యాన్ని ఎవరో అడ్డుకోలేరని రాష్ట్రమంతా గత పది రోజులుగా ఇదే తరహాలో వర్షాలు బారీగా కురుస్తున్నాయని ఆయన అన్నారు. మండలంలో ఇదే తరహాలో వేలాది ఎకరాల్లో వేసిన పత్తి మొక్కజొన్న పంటలు చేతికి అందుతుందన్న సమయంలో పండిన పంటలు నిల్వ ఉంచడానికి స్థలాల లేక ఆరుబయట మొక్కజొన్న గింజలు కార్బన్లతో కప్పినప్పటికీ మొక్కజొన్న గింజలు మొలకలు నాటుతున్నాయని రైతులకు తెలిపారు. సంబందిత అధికారులు స్పందించి రైతులు నష్టాల్ని నివేదికల ద్వారా ఉన్నతాధికారులు తెలియజేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# సభ్యత్వ నమోదు



రామభద్రపురం, అక్టోబర్ 9 ప్రభాతవార్త

మండలంలోని నాయుడువలస గ్రామంలో టిడిపి సభ్యత్వ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమం ఎంపిపి కరణం విజయ బాస్కరరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బొబ్బిలి నియోజకవర్గ ఇన్చార్జి బేబినాయన పాల్గొని ప్రసంగించారు. ప్రతీ ఒక్కరీ చేత సభ్యత్వ నమోదు చేయించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింతల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చిత్తడి వానలో గడప గడపకు డిప్యూటీ సిఎం



సాలూరు, అక్టోబర్ 9 ప్రభాతవార్త

గత ప్రభుత్వాలలో ఏ ముఖ్యమంత్రి చేయలేని పాలన అందిస్తున్న జగన్మోహన్‌రెడ్డిని ప్రజలు ఎప్పటికీ ప్రేమగా గుండెల్లో ఉంచుకుంటారని ఎందుకంటే వారికి అవసరమైన సంక్షేమ పథకాలు పొందుతున్నందుకు జగన్‌కు బ్రహ్మరథం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర స్పష్టం చేశారు. ఆదివారం ఉదయం పట్టణంలో 4, 5 వార్డులలో కౌన్సిలర్లు గొల్లపల్లి వరప్రసాద్, నిమ్మకాయల సువర్ణమ్మ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించగా జోరు వానను లెక్క చేయకుండా రాజన్నదొర పాల్గొన్నారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వలంటీర్ వివరిస్తుంటే వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేవని డిప్యూటీ సిఎం అడిగి తెలుసుకున్నారు. ఇంక ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. జగన్ ప్రభుత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే మళ్లీ సిఎంగా జగన్‌ను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ హెచ్.శంకరరావు, వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు, జరజాపు ఈశ్వరరావు, సూరిబాబు, రాపాక మాధవరావు, గొంప ప్రకాష్‌రావు, యశోదకృష్ణ, పిరిడి రామకృష్ణ, పిట్టా వాసు, వైసిపి నాయకులు కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

# వైసిపి నాయకులకు కొమ్ము కాసే అధికారులను వదిలిపెట్టం

## టిడిపి జిల్లా అధ్యక్షుడు నాగార్జున

## కొండవెలగాడలో ఆస్తుల ధ్వంసం స్థల పరిశీలన



నెల్లిమర్ల, అక్టోబరు 9 ప్రభాతవార్త

వైసిపి నాయకులకు కొమ్ము కాసి ఏకపక్షంగా వ్యవహరిస్తున్న ఏ అధికారినీ వదిలిపెట్టేది లేదని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు కమిడి నాగార్జున స్పష్టం చేశారు. మండలంలోని కొండవెలగాడలో ఆ గ్రామానికి చెందిన బొంతు సత్యనారాయణ, మంగమ్మలు ఇటీవల నిర్మించుకున్న షెడ్‌ను, గేట్‌లను అధికారులు బలవంతంగా, దౌర్జన్యంగా ధ్వంసం చేసిన సంఘటనపై ఆయన నియోజకవర్గ స్థాయి పార్టీ నాయకులతో కలిసి ఆదివారం ఆ గ్రామంలో పర్యటించారు. బాధితుల నుంచి సంఘటన పూర్వపరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాగార్జున, పార్టీ నాయకులు విలేకర్లతో మాట్లాడారు.వైసిపి నుంచి టిడిపికి పార్టీ మారారన్న కక్షతో వైసిపి నాయకులు అధికారులపై వత్తిడి చేసి ఆస్తుల ధ్వంసానికి పాల్పడడం విచారకరమని అన్నారు. కొండవెలగాడ సంఘటనపై న్యాయ పోరాటానికి వెళ్లనున్నట్లు ఆయన వెల్లడించారు. కొండవెలగాడలో రెవెన్యూ, పోలీసు అధికారుల తీరు అభ్యంతరకరమని అన్నారు. గ్రామసభలో సమస్యల పరిష్కారంపై అడిగినందుకే సదరు బాధితులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని నాగార్జున విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి నాయకులు టిడిపి కార్యకర్తలపై వేధింపుల పర్వానికి దిగుతున్నారని, అయితే వైసిపి నాయకులకు అధికారులు వత్తాసు పలకడం దారుణమని నాగార్జున అన్నారు. ఈ కార్యక్రమంలో సువ్వాడ రవిశేఖర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగార్రాజు, మహంతి చిన్నంనాయుడు, పార్టీ సీనియర్ నాయకులు సింగుబాబు, పతివాడ తమ్మినాయుడు, డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్, నెల్లిమర్ల, భోగాపురం మండల కమిటిల అద్యక్షులు కడగల ఆనందకుమార్, కర్రోతు సత్యనారాయణ, నగర పంచాయితీ అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, అవనాపు సత్యనారాయణ, మొయిద సీతంనాయుడు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రారంభమైన

# విజయనగరం ఉత్సవాలు



## పురవీధుల్లో జానపద కళల జాతర - ర్యాలీని ప్రారంభించిన మంత్రి బొత్స - వర్షంలోనూ తరగని ఉత్సాహం

విజయనగరం (ప్రభాతవార్త)

అబ్బుర పరచే కళారూపాలు, ఆకట్టుకొనే జానపద ప్రదర్శనలు, ఉరకలెత్తే ఉత్సాహంతో విజయనగర ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవ ర్యాలీని శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయం వద్ద రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ ప్రారంభించారు. వేలాదిమంది పాల్గొన్న ఈ భారీ ర్యాలీ మహారాజా కోట మీదుగా సింహాచలం మేడ వరకు సాగింది. కోట జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన వేదిక నుంచి మంత్రి బొత్స సత్యనారాయణ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీలు ఇందుకూరి రఘురాజు, పెనుమత్స సురేష్‌బాబు, జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి, ఎస్పీ దీపిక, జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్ తదితరులు తిలకించారు. వివిధ జానపద కళారూపాలు, విద్యార్థుల ప్రదర్శనలతో వర్షంతో సైతం ర్యాలీ ఆద్యంతమూ ఉత్సాహంగా సాగింది. కేరళ కళాకారులతో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, ఆర్‌డిఓ సూర్యకళ పాదం కలిపి చిందేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వారిని జిల్లా కలెక్టర్ సూర్యకుమారి, జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు సైతం ఉత్సాహపరిచారు. జిల్లా ఉత్సవాల చరిత్రలో అత్యంత భారీ ర్యాలీని నిర్వహించారు. సుమారు 52 విభాగాలు ఈ ర్యాలీలో పాల్గొన్నాయి. రోలరీ స్కేటర్స్, పైడితల్లి అమ్మవారి ఘటాలు, నాదస్వరం, నవ దుర్గలు, ఆగమ పండితుల బృందం, సంగీత కళాశాల విద్యార్థులు, అధ్యాపకుల ర్యాలీ, జిల్లా కవులు, రచయితల ర్యాలీ, థింసా నృత్యం, సచివాలయాల బృందం, వాలంటీర్లు, బాలికల బ్యాండ్, పులివేషాలు, తెలుగుతల్లి, దుర్గాదేవి తదితర వేషధారణలతో వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాలు సిబ్బంది ఈ ర్యాలీలో పాల్గొన్నాయి. కార్యక్రమంలో డిఆర్‌ఓ ఎం.గణపతిరావు, ఆర్‌డిఓ సూర్యకళ, ర్యాలీ సమన్వయకర్త సుధాకర్, ఇన్‌ఛార్జి అధికారులు, పలువురు ప్రముఖులు, ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ సంస్థల ప్రతినిధులు, అధికారులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులతో మర్యాదగా ప్రవర్తించాలి

## విశాఖపట్నం రేంజ్ డిఐజి ఎస్.హరికృష్ణ



విజయనగరం (ప్రభాతవార్త)

పట్టణంలో ఈనెల 10, 11 తేదీల్లో జరగబోవు శ్రీ పైడితల్లమ్మ అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులతో భద్రతా సిబ్బంది ఎవ్వరూ దురుసుగా ప్రవర్తించవద్దని విశాఖపట్నం రేంజ్ డిఐజి ఎస్.హరికృష్ణ ఆదివారం అన్నారు. అమ్మవారి తొలేళ్లు, సిరిమానోత్సవ బందోబస్తు విధులను నిర్వహించేందుకు వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బందికి విశాఖపట్నం రేంజ్ డిఐజి ఎస్.హరికృష్ణ, జిల్లా ఎస్పీ ఎం.దీపిక దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా విశాఖపట్నం రేంజ్ డిఐజి ఎస్.హరికృష్ణ 20 సెక్టార్లులో ఏర్పాటు చేసిన బందోబస్తులో ఎవరు, ఏవిధమైన విధులు నిర్వహించాలన్న విషయాలపై ప్రతీ ఒక్కరికి అవగాహన కలిగి ఉంచాలని, వారు విధులు నిర్వహించే ప్రాంతంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అమ్మవారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చే అవకాశం ఉన్నందన ప్రజలందరితో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, తాము నిర్వహించే విధులు పట్ల ప్రతీ ఒక్కరూ స్పష్టత కలిగి కలిగి ఉండాలన్నారు. ట్రాఫిక్, వాహనాల పార్కింగ్, రూల్స్ డైవర్సన్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఎం.దీపిక మాట్లాడుతూ భక్తులతో మర్యాదగా ప్రవర్తించాలని, ఏ సమస్య ఉన్నా వెంటనే సెక్టారు ఇన్‌ఛార్జిల దృష్టికి తీసుకొని వెళ్లాలన్నారు. ఏ సెక్టార్‌లో సమస్య ఉన్నా సామరస్యంగాపరిష్కరించాలని, అదనపు సిబ్బంది అవసరమైనట్లుగా భావిస్తే సమాచారాన్ని కమాండ్ కంట్రోల్‌కు అందిస్తే రిజర్వులో ఉన్న పోలీసు సిబ్బందిని వెంటనే అక్కడకు పంపుతామన్నారు. సిరిమానోత్సవం ముగిసిన తరువాత ఎవ్వరూ బాధ్యతారాహిత్యంగా విధుల నుండి వెళ్లిపోవద్దన్నారు. ఉన్నతాధికారుల నుండి తదుపరి ఆదేశాలు వచ్చేంత వరకు తమకు కేటాయించిన ప్రాంతంలోనే బందోబస్తు విధులు నిర్వహించాలని, భద్రతా సిబ్బందిని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఇతర శాఖలకు చెందిన అధికారులు కూడా పండగ విధుల నిర్వహణకే కేటాయించినందున వారితో పోలీసు అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇబి అదనపు ఎస్పీ ఎన్.శ్రీదేవిరావు, అదనపు ఎస్పీ పి.సత్యనారాయణరావు, విజయనగరం ఇన్‌ఛార్జి డిఎస్పీ టి.త్రినాధరావు, ఎం.శ్రీనివాసరావు, మహేష్, ప్రసాదరావు, వెంకట అప్పారావు, శ్రీనివాసరావు, ఎల్.శేషాద్రి, పలువురు సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అధిక వర్షాలతో మొక్కజొన్న పంటలకు తప్పని ముప్పు



గరివిడి, అక్టోబర్ 9 ప్రభాతవార్త

అధిక వర్షాల వలన మొక్కజొన్న రైతుకి ముప్పు మిగిల్చాయి. మొక్కజొన్న పంట దిగుబడి ఆశాజనకంగా ఉన్నప్పటికీ ఎడతెరపి లేని వర్షాలతో తేరుకోలేని నష్టాన్ని రైతు చవిచూడాల్సిన స్థితి ఏర్పడింది. ప్రదానంగా చేతికందిన పంట ఆరు బయట ఆరబెట్టిన తరుణంలో నిరంతర వర్షాలతో జొన్న పొత్తుల్లో మొక్కలు మొలిచాయి. అమ్ముకునేందుకు అవకాశం లేకుండా రైతుకి నష్టం మిగిల్చాయి. మండలంలో పలువురు రైతులు చేతికందే పంట కళ్లెదుటే నష్టపోయి కన్నీరు మున్నీరయ్యారు. వరుణుడు కరుణ ఇతర పంటలకు నీటి నిల్వకు ఉపయుక్తంగా ఉన్నా ఆరబోసిన మొక్కజొన్న పంటకు తీవ్రనష్టం కలగడం బాదాకరం. రైతుని ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకు రావాల్సిన అవశ్యం ఉంది. మొక్కజొన్న కండెలపై ఉప్పు నీటి ద్రావణాన్ని చల్లితే 15 రోజులు వరకు మొలకలు రాకుండా ఉంటుందని, లీటరు నీటిలో యాభై గ్రాములు ఉప్పు కలపాలి వ్యవసాయ సిబ్బంది పేర్కొన్నారు.

విజయనగరం వార్త 25 Glorious years

# జిల్లా కీర్తిని ఇనుమడింపజేయాలి

## మూడు రోజుల కార్యక్రమాలు విజయవంతం చేయాలి



విజయనగరం (ప్రభాతవార్త)

విజయనగరం ఉత్సవాలలో ప్రజలంతా పాల్గొని ఉత్సవాలను విజయవంతం గావించి, జిల్లా కీర్తిని ఇనుమడింపజేయాలని రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. ఉత్సవ ర్యాలీ అనంతరం ఆనందగజపతి ఆడిటోరియంలో జరిగిన ప్రారంభోత్సవ సమావేశాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి, పార్లమెంటర్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, శాసనమండలి సభ్యులు డా.సురేష్ బాబు, ఇందుకూరి రఘురాజు, శాసనసభ్యులు కంబాల జోగులు కడుబండి శ్రీనివాసరావు, నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ రేవతి దేవి, సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా ఎస్పీ దీపిక, డిఆర్‌ఓ గణపతిరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ వరుణుడు కరుణించకపోయినా అశేష ప్రజానీకం ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారని ఇదంతా అమ్మవారి కృపా కటాక్షమని పేర్కొన్నారు. కోవిడ్ వలన గత రెండేళ్లుగా ఉత్సవాలకు దూరంగా ఉన్నామని, ఈ ఏడాది ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అంతా ఒక్కటై ఉత్సాహంగా ఉత్సవాలను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించి, చక్కగా కార్యాచరణను రూపొందించారని కలెక్టర్‌ను అభినందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విజయనగరం శాసనసభ్యులు కోలగట్ల వీరభద్రస్వామికి ఉప సభాపతి పదవిని ఇచ్చి గౌరవించడం జిల్లా గౌరవాన్ని పెంచినట్లయ్యిందని పేర్కొన్నారు.

### కళాకారులకు ప్రోత్సాహం : ఉప సభాపతి కోలగట్ల

జిల్లా నుంచి అనేకమంది కళాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తమ సత్తాను చాటుతున్నారని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కూడా కళాకారులను అన్ని విధాలా ఆదుకుంటున్నారని ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి తెలిపారు. విజయనగరం ఉత్సవాలలో వినోదాన్ని పంచాలనే పలు రకాల సాంస్కృతి కార్యక్రమాలను రూపొ ందించడం జరిగిందన్నారు. జిల్లాలో చెందిన కళలలకు ఆదరణ తగ్గకూడదనే పులివేషాలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా నాటకరకంగం కళాకారుల కోసం పలు నాటకాలు, నాటికలు, ఏక పాత్రాభినయాలు, పోటీలు, ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

### మధుర జ్ఞాపకరంగా మిగిలిపోవాలి : జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి

వరుణుడు పరీక్ష పెట్టినా తగ్గేదే లే అంటూ ముందుకు వెళ్లేమని, అందరి సహకారంతో ర్యాలీ విజయవంతం అయ్యిందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా వాసులంతా బాధ్యతాయుతంగా పాల్గొనడం విశేషమని, ఈ ఉత్సవం అందరి మదిలో తీపి జ్ఞాపకంగా మిగిలిపోతుందన్నారు. ఈ ఉత్సవాల కోసం విరాళాలు అందించిన వారికి పేరు పేరునా ధన్యవాదాలను తెలియజేశారు.

### ఆకట్టుకున్న స్టాల్స్ : వీక్షించిన మంత్రి

ఉత్సవాల్లో భాగంగా అయోధ్య మైదానంలో డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ, ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి తదితరులు స్టాల్స్‌ను సందర్శించారు. డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో 54 స్టాల్స్‌ను ఏర్పాటు చేయగా వీటిలో మహిళల అలంకార వస్తువులు, చేనేత వస్త్రాలు, ఉప్పాడ పట్టు చీరలు, జ్యూట్ బాగ్స్ ప్రధాన ఆకర్షణగా ఉన్నాయి. వీటితో పాటు ఇత్తడి వస్తువులు, తిను బండారాలు, చిరు ధాన్యాలు, టెర్రా కోటా వస్తువులు, జిసిసి ఉత్పత్తులు, అప్పడాలు, స్నాక్స్, అలంకరణ మొక్కలు, అగర్బత్తీలు, చెప్పులు తదితర వస్తువులు రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా పశ్చిమ బెంగాళ్ నుండి, ఉత్తరాఖండ్ నుండి కూడా ఏర్పాటు చేసిన ప్రదర్శనలు అలరిస్తున్నాయి.

### హోరెత్తిన జానపదం

ఉత్సవాల్లో భాగంగా లైన్స్ క్లబ్‌లో నిర్వహించిన జానపద నృత్యాలు హోరెత్తించాయి. పులివేషాలు, చెక్క భజన, జముకల కథలు తదితర జానపద కళాకారులు నృత్యాలు రమణీయంగా ప్రదర్శించారు.

# తెలగ పేద విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్స్

విజయనగరం (ప్రభాతవార్త)

జిల్లాలో తెలగ పేద విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌ను ఇస్తున్నట్లుగా జిల్లా అధ్యక్షులు యెజ్జు మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. విజయనగరం జిల్లాలో 2021-22 సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో చదివి 10వ తరగతిలో 500 మార్కుల కంటే ఎక్కువ తెచ్చుకుని, తెల్ల రేషన్ కార్డు కలిగివుండి, పేద తెలగా విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్ విజయనగరం జిల్లా తెలగ సంఘం అందిస్తుందని తెలిపారు. అదేవిధంగా ఈనెల 23వ తేదీలోగా దరఖాస్తులను పంపవలసిందిగా కోరారు. మరిన్ని వివరాలకు నెం.9949356150, 9966778779ను సంప్రదించాలని సూచించారు.

# అబ్బుర పరచిన ఫల, పుష్ప ప్రదర్శన

## ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్



విజయనగరం (ప్రభాతవార్త)

విజయనగరం ఉత్సవాల నేపథ్యంలో స్థానిక మహారాజ సంగీత కళాశాలలో ఏర్పాటు చేసిన ఫల, పుష్ప ప్రదర్శన, కోట ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చిత్రలేఖనం, వైజ్ఞానిక ప్రదర్శనలు, ఆర్ట్, క్రాఫ్ట ఎగ్జిబిషన్లు అబ్బురపరుస్తున్నాయి. వివిధ రకాల ఫలాలు, కూరగాయలు, పుష్పాలు పురాతన వస్తువులు, నాణేలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటు న్నాయి. ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మహారాజ సంగీత కళాశాలలో ఏర్పాటు చేసిన ఫల, పుష్ప క్రపదర్శనలను, విద్యాశాఖ, సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో కోట ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చిత్ర లేఖనం, ఆర్ట్స్, క్రాఫ్ట, పురాతన వస్తు, స్టాంప్లు, నాణేల ప్రదర్శలను రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, డిప్యూ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మల్సీలు రఘురాజు, సూర్యనారాయణరాజు కలెక్టర్ ఎ.సూర్యకుమారి, ఎస్పీ దీపికా ఎం.పాటిల్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోకర్, ఇతర ప్రజాప్రతినిధులు ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. వివిధ సంస్థల ప్రతినిధులు, విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలను ఈ సందర్భంగా వారంతా ఆసక్తిగా తిలించి బాగున్నాయని చితాబిచ్చారు. స్థానిక కోట ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనల్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పలు రకాల ప్రాజెక్టులను రూపొందించారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో చోటు చేసుకుంటున్న పరిణామాలు, భవిష్యత్తుకాలంలో తీర్చాల్సిన అవసరాలను దృష్టిలో పెట్టుకొని మొత్తం 85 రకాల ప్రాజెక్టులను ప్రదర్శనలో ఉంచారు. అలాగే మహారాజా సంగీత కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో బోన్సాయ్, కిచెన్ గార్డెన్స్, టెర్రాస్ గార్డెన్, నక్షత్ర వనం, మైక్రో గ్రీన్స్, వివిధ రకాల కూరగాయలు, కొబ్బరి జాతులను ఉంచారు. వివిధ పండ్ల ఉత్పత్తులను గురించి హైబ్రీడ్ జాతుల గురించి అవగాహన కల్పిస్తూ నమూనా స్టాల్స్ ప్రదర్శనలో ఉంచారు. స్థానిక కోట ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటం, బొమ్మలతో కూడిన సుమారు 30 వేల రకాల నాణేలు, కరెన్సీ నోట్లు, స్టాంపులను అందుబాటులో ఉంచారు. వీటి విశిష్టతల గురించి సెంట్రల్ బ్యాంక్ మాజీ ఉద్యోగి జి.ఎస్.శివప్రసాద్ సందర్శకులకు క్లుప్తంగా వివరించారు.

